

దుర్గం చెరువు కబ్జా..
నిరూపిస్తే దేనికైనా సిద్ధం

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



మచిలీపట్నం పోర్టుని
ఏడాదిలో పూర్తి చేస్తాం


సంపుటి : 03 సంచిక : 319 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 03-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


### చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు...

## కేసీఆర్ విమర్శలు దుర్మార్గం

**గాడి తప్పిన ఆర్థిక విధానాన్ని దారిలో పెడుతున్నాం**

కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు దుర్మార్గమైనవి

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌పై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఫైర్

కేసీఆర్‌కు నచ్చితే ఎంత, నచ్చకపోతే ఎంత అంటూ ఫైర్

చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో రామరాజ్యం మొదలైందన్న ఆనం



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఏపీలోని కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధ కలిగించాయని, అవి దుర్మార్గమైనవని మండిపడ్డారు. మిగతా 2లో

### అదో చెడ్డ పొరుగుదేశం..

## పాక్‌పై జైశంకర్ ఫైర్



"చెడగొడితే రిప్లై ఇలానే ఉంటుంది"

ఉగ్రవాదం నుంచి మమ్మల్ని మేము కాపాడుకుంటామన్న మంత్రి

ఏం చేయాలో మాకు ఎవరూ చెప్పాల్సిన పనిలేదని వ్యాఖ్య

ఉగ్రవాదం, నీటి పంపకాలు కలిసి నడవవని స్పష్టీకరణ

విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. మిగతా 2లో

### ఉపాధి హామీపై

## కేంద్రం కుట్ర పన్నుతోంది

**చంద్రబాబు మౌనంగా ఉండడం దారుణం: షర్మిల**

సీఎం చంద్రబాబు ఏమీ మాట్లాడడం లేదంటూ తీవ్ర విమర్శలు

'జీ రామ్ జీ' చట్టంతో రాష్ట్రంపై రూ.4,500 కోట్ల భారం పడుతుందని వెల్లడి

మోదీ చేతిలో చంద్రబాబు తోలుబొమ్మలా మారారంటూ ఘాటు వ్యాఖ్యలు

కొత్త చట్టాన్ని రద్దు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కూటమికి డిమాండ్



ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంపైనా, మిగతా 2లో

## ఆ బిల్లును వెనక్కి తీసుకోవాలి



- తెలంగాణ శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పురపాలక, జీహెచ్‌ఎంసీ చట్ట సవరణ బిల్లులో స్పష్టత లేదని బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు విమర్శించారు.
- బిల్లుపై ప్రతిపక్ష సభ్యులకు పూర్తి సమాచారం ఇవ్వకుండానే ప్రభుత్వం ముందుకు రావడం ప్రజాభిప్రాయానికి విరుద్ధమన్నారు.
- లోపాలను సరిదిద్దకుండా బిల్లును రూపొందించడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు.

తెలంగాణ శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పురపాలక, జీహెచ్‌ఎంసీ చట్ట సవరణ మిగతా 2లో

కేసీఆర్, హరీశ్‌రావుకు ఉరేసినా తప్పులేదు..

నిప్పులుచెరిగిన సీఎం రేవంత్ రెడ్డి

ఆ ఇద్దరి సంతకాలే రాష్ట్రానికి మరణశాసనం..

సీఎం రేవంత్ రెడ్డి సెన్సేషనల్ కామెంట్స్

ప్రముఖ శిల్పి, కళాకారుడు ఎం.వీ. రమణారెడ్డి కళాత్మక జీవన ప్రస్థానం 'ఉద్యమశిల్పి' పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

తెలంగాణ గ్రామీణ మధ్యతరగతి రైతు కుటుంబం నుండి మొదలైన ప్రఖ్యాత కళాకారుడు రమణారెడ్డి జీవన ప్రస్థానమే 'ఉద్యమశిల్పి' పుస్తకం అని అన్నారు.

ఆయన ప్రస్థానం ఖండాంతరాలు దాటి, తెలంగాణ ఉద్యమంతో మమేకమై, ఉద్యమంలో ఒక కళాకారుడిగా తనదైన కీలక పాత్ర వహించిన రమణారెడ్డి, తన జర్మనీ పౌరసత్వాన్ని కూడా వదులుకొని తన ప్రాంత కళారంగంకోసం శ్రమించడం అభినందనీయమని డాక్టర్ జి.చిన్నారెడ్డి ప్రశంసించారు.

మూసీ ప్రక్షాళన కావాలా.. వద్దా? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ సభ్యులను అసెంబ్లీలో ప్రశ్నించారు

మూసీ ప్రక్షాళనపై బీఆర్ఎస్ పార్టీ ఏం చెప్పాలనుకుంటున్నారో చెప్పండని కామెంట్ చేశారు.

### మూసీ ప్రక్షాళన

## కావాలా.. వద్దా?

**ఆయన జీవన ప్రస్థానమే 'ఉద్యమశిల్పి' పుస్తకం**

**మున్సిపల్ ఎన్నికలకు సర్కార్ సన్నద్ధం..**

**వచ్చే నెల 3 నుంచి సీఎం జిల్లా పర్యటన**



మూసీ ప్రక్షాళన కావాలా.. వద్దా? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ సభ్యులను అసెంబ్లీలో ప్రశ్నించారు. మూసీ పునరుద్ధరణపై చర్చ సందర్భంగా ఆయన సభలో మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళనపై బీఆర్ఎస్ పార్టీ ఏం చెప్పాలనుకుంటున్నారో చెప్పండని కామెంట్ చేశారు. మూసీలో ఉండే కాలుష్యం కంటే.. కొంతమంది మిగతా 2లో

### భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు

## మరింత దిగజారకూడదు



- భారత్-బంగ్లాదేశ్ సంబంధాలు, పాకిస్థాన్‌తో యుద్ధంపై అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు
- బంగ్లాదేశ్ స్థిరత్వం భారత్‌కు, ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలకు ఎంతో కీలకం వ్యాఖ్య
- భారత్, పాక్ యుద్ధంపై చైనా చేసిన వ్యాఖ్యలను ఖండించాలన్న అసదుద్దీన్

భారత్, బంగ్లాదేశ్ సంబంధాలపై హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత దిగజారకూడదని తాము ఆశిస్తున్నామని ఆయన అన్నారు. భారతదేశ భద్రతకు, ముఖ్యంగా ఈశాన్య ప్రాంతం కోసం బంగ్లాదేశ్ స్థిరత్వం అత్యంత ముఖ్యమని అన్నారు. బంగ్లాదేశ్‌తో సత్సంబంధాలను మిగతా 2లో

## తండ్రి కిమ్ జోంగ్ ఉన్‌తో కలిసి కుమ్సుసాన్ ప్యాలెస్‌ను సందర్శించిన జు-యే



ఉత్తర కొరియా తర్వాతి పాలకురాలిగా జు-యేను సిద్ధం చేస్తున్నారన్న ఊహాగానాలు

ప్యాంగ్‌యాంగ్‌లో జరిగిన వేడుకల్లో తండ్రితో కలిసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కుమార్తె

ఉత్తర కొరియా పాలకుడు కిమ్ జోంగ్ ఉన్ తన కుమార్తె జు-యేను మిగతా 2లో

## 100 మిలియన్ డాలర్ల టెస్లా షేర్లను విరాళంగా ఇచ్చిన ఎలాన్ మస్క్



పన్ను ప్రణాళికలో భాగంగా 2.1 లక్షల షేర్లను ఛారిటీలకు బదిలీ చేసిన మస్క్

టెస్లాపై 25 శాతం ఓటింగ్ నియంత్రణ ఉండాలని మస్క్ ఆకాంక్ష

సంస్థ లక్ష్యాలను చేరుకుంటే మస్క్ వాటా 29 శాతానికి పెరిగే అవకాశం

టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ ఏడాది ముగింపు పన్ను ప్రణాళికలో భాగంగా సుమారు 2,10,000 టెస్లా షేర్లను విరాళంగా ఇచ్చారు. వీటి విలువ దాదాపు 100 మిలియన్ డాలర్లు మిగతా 2లో

## కుట్రదారుల ముసుగులు తొలగిపోయాయి

మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వంపై షేక్ హసీనా తీవ్ర ఆరోపణలు

అవినీతి, స్వార్థంతో దేశాన్ని చీకట్లోకి నెడుతున్నారని విమర్శ

దేశాన్ని కాపాడేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపు



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధ్యక్షురాలు షేక్ హసీనా.. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మిగతా 2లో

## వల్లభనేని వంశీని అరెస్ట్ చేయొద్దు: హైకోర్టు



- కృష్ణా జిల్లా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పై హత్యాయత్నం కేసు నమోదు అయిన విషయం తెలిసిందే.
- ఈ కేసులో ఆయనకు భారీ ఊరట లభించింది.

కృష్ణా జిల్లా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పై హత్యాయత్నం కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో ఆయనకు భారీ ఊరట లభించింది. ముందస్తు బెయిల్ ఇవ్వాలని దాఖలైన పిటిషన్‌పై విచారించిన హైకోర్టు ధర్మాసనం.. వంశీని అరెస్ట్ చేయొద్దని ఆదేశించింది. కాగా 2024లో విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో నూతక్కి సునీల్ అనే వ్యక్తిపై మిగతా 2లో

ఆ ప్రాజెక్టుల వివరాలు పంపాలని జల వనరుల శాఖకు సీఎంవో ఆదేశం

కొత్త ఏడాది మొదటి నెలలో సీఎం చంద్రబాబు వరుసగా సాగునీటి ప్రాజెక్టులను సందర్శించనున్నారు.

ఈ నెల 4న విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన వెంటనే.. ఐదో తేదీన పోలవరం వెళ్తారు.

7వ తేదీన వెలిగొండ ప్రాజెక్టును సందర్శిస్తారని జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

ఈ నెల 17వ తేదీన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం పరిధిలోని పోలవరం ఎడమ కాలువ విస్తరణ పనులను సీఎం పరిశీలించనున్నారు.

పోలవరంలో కీలకమైన డయాఫ్రం వాల్‌ను గత నెలాఖరునాటికే పూర్తి చేయాలని సీఎం లక్ష్యాన్ని నిర్దేశించారు.

డిజైన్ల రూపకల్పన, ప్లాస్టిక్ కాంక్రీట్ మిశ్రమంపై అంతర్జాతీయ నిపుణుల కమిటీ నివేదిక ఇవ్వడంలో జాప్యం.. తదితర కారణాలతో జాప్యం జరిగింది.

### 17న ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి..

## స్వయంగా పనుల పరిశీలన

**ప్రాజెక్టుల సందర్శనకు సీఎం**

**5న పోలవరం.. 7న వెలిగొండ**

**గోదావరి పుష్కరాలనాటికి పోలవరం..**

ఇప్పటికే 83 శాతం డయాఫ్రం వాల్ పనులు పూర్తయ్యాయి. మిగిలిన 17 శాతం పనులూ ఫిబ్రవరి నెలాఖరుకు లేదా మార్చి రెండో వారానికి పూర్తి చేస్తామని పోలవరం ఇంజనీరింగ్ అధికారులు వెల్లడిస్తున్నారు. ఈ వాల్‌కు సమాంతరంగా ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యాం నిర్మాణం కూడా చేపడుతున్నారు.



కొత్త ఏడాది మొదటి నెలలో సీఎం చంద్రబాబు వరుసగా సాగునీటి ప్రాజెక్టులను సందర్శించనున్నారు. ఈ నెల 4న విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన వెంటనే.. ఐదో తేదీన పోలవరం వెళ్తారు. మిగతా 2లో

### విద్యుత్ శాఖను వెంటాడుతున్న

## జగన్ పాపాలు



- ట్రూ అప్ పేరుతో రూ.32,166 కోట్ల భారం మోపిన వైసీపీ
- కొనుగోళ్ల నియంత్రణతో ప్రజలపై భారం తగ్గిస్తున్నాం: గొట్టిపాటి
- జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం చేసిన పాపాలు గత ఐదేళ్లుగా విద్యుత్ శాఖను, రాష్ట్ర ప్రజలను వెంటాడుతున్నాయని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. మిగతా 2లో

అఖండ భూమి

శనివారం 03-01-2026

# అక్రమంగా నీళ్లను వాడుకుంటున్న కాంట్రాక్టర్

-మూడు ట్యాంకర్లతో తరలింపు..

-ప్రశ్నిస్తే మున్సిపల్ పనులు చేస్తున్నామని సమాధానం..

-మున్సిపల్ అధికారులు ఎందుకు పట్టించుకోరు..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం కోటార్మూర్ చెరువు పార్క్ లో ఉన్న మున్సిపల్ కు చెందిన బోరు నుండి కాంట్రాక్టర్ 3 ట్యాంకర్ల తో నీటిని తరలిస్తున్నాడు. సిద్దుల గుట్ట వెనుక 63వ జాతీయ రహదారిపై కాంట్రాక్టర్ డివైడర్ను నిర్మిస్తున్నారు. రోడ్డు మధ్యలో డివైడర్ ను నిర్మిస్తున్న కాంట్రాక్టర్ వాస్తవానికి సొంత డబ్బులతో వాటర్ ట్యాంకుల ద్వారా నీరు తెప్పించుకొని నిర్మాణ పనులు




చేయాలి. నిర్మాణం తర్వాత డివైడర్ ను వాటర్ క్యూరింగ్ చేయడానికి కాంట్రాక్టర్ తన సొంత డబ్బులతో ట్యాంకర్ల ద్వారా నీటిని తీసుకురావాలి, అయితే కాంట్రాక్టర్ అక్రమంగా మున్సిపల్ కు చెందిన పార్క్ లోని బోర్ నుంచి ట్యాంకర్ లను నింపుకుంటున్నాడు.కోటార్మూర్ లోని పార్క్ వద్ద గల బోరు నుండి మూడు ట్యాంకర్ల ద్వారా అక్రమంగా డివైడర్ల కోసమని కాంట్రాక్టర్ నీటిని తరలిస్తుండగా స్థానికులు గమనించి ఫిర్యాదులు చేశారు. పార్కు బోర్ నుంచి ట్యాంకర్ల ద్వారా కాంట్రాక్టర్ నీటిని తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న విలేకరులు సంఘటన స్థలానికి వెళ్లి చూడగా నీటిని తరలిస్తున్న ద ృశ్యాలను చిత్రీకరించారు. తాము మున్సిపాలిటీకి చెందిన డివైడర్ నిర్మాణ పనులు చేస్తున్నాం, మున్సిపల్ బోరు నుండి నీటిని తరలించవచ్చని అక్కడ ఉన్నవారు చెప్పారు. కాంట్రాక్టర్ డివైడర్ కోసం టెండర్ వేసి నిర్మాణం పనులు తీసుకున్నందున కాంట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చి క్యూరింగ్ చేయాలి తప్ప మున్సిపల్ బోరును ఎలా వాడుకుంటాడని స్థానికులు మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తున్నారు.

# నేడే సావిత్రిబాయి పూలే జయంతి

కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** ఆమె మొదటి మహిళ గురువు ఆమె త్యాగాలు నిరూపమానం భారత దేశ చరిత్రలో మహిళ ఉద్యమ రాలుగా బడుగు బల హీన వర్గాల విద్యాభివ ృద్ధికి ఆ మెచేసినసేవలునిరూపమానంచందసవాదం రాజ్యం ఏలుతు న్న కాలం లో మహారాష్ట్ర లోని నైగావ్ గ్రామంలో జనవరి 3, 1831 లో సవిత్రిబాయి పూలే జన్మించారు.బాలికగాఉన్నప్పు డే జ్యోతిరావు బాపులేతో వివాహం జరిగింది. ఆయన గురువుగా విద్యాభ్యాసం పూర్తి చేసి భర్త సహకారం తో ఉపాధ్యాయ శిక్షణ ను పూర్తి చేసింది.1848 లో పూణే లో మొట్టమొదటి బాలికల పాఠ శాలను స్థాపించి ఎన్నో ఇబ్బం దులు ఎదుర్కొన్న ఆమె త్యా గం వెల కట్టలేంది. దీన్ని సహిం చని చందసవాదులు ఆమెను కోడి గుడ్లు తో కొట్టడం,నానా రకాలుగా మాటలతో హేళన చేయడం జరిగింది. అదనపు వస్త్రం తీసుకెళ్లి మార్చుకొని బోధన చేసింది.ఆమె సంక ల్పానికి నిదర్శనం. స్త్రీవిద్య, సామాజికసమానత్వం,మానవ హక్కుల కోసం తన జీవితా న్ని





అంకితం చేసిన తొలి మహి ళ ఉపాధ్యాయురాలు. ఆమె జీవితం ఒకమహాపోరాటఉద్య మదారిని ఆమె త్యాగాలు నేటి స్త్రీలకు దిశను దశను చూయి స్తాయి.సావిత్రిభాయిపులే విద్యతోనేపరిమితంకాలేదు. బాల్యవివహాలు,అనాథమహిళలుసంరక్షణ,దళితులహక్కుల కోసం ,అవాంఛిత గర్భల కారణంగా ప్రాణాలు కొల్పుతు న్న శిశువులను రక్షించేందుకు ప్రత్యేక ఆశ్రమం ఏర్పాటు చేశా రు.తనకుపిల్లలులేకుంటేయశ్వంత్ అనే బ్రాహ్మణ కుర్రాణి? దత్తత



తీసుకొని విద్యాబుద్ధ లు చెప్పించారు.పూణేలో ప్లేగు వ్యాధిప్రబలించి,దానితోఇబ్బం ది పడుతున్న ప్రజలకు సేవలు అందిస్తూ అదే వ్యాధి ఆమెకు సోకి 1897,మార్చి 10 బూబో నిక్ ప్లేగ్ వ్యాధితో మరణించా రు.తన భర్త మరణం తర్వాత సత్యశోధక్ సమాజం బాధ్యత లునిర్వహించారు.అయిననేటి కి లింగవివక్ష,హింస,అసమాన తలు ఇంకా కొన సాగుతున్నా యి.సవిత్రిబాయి పూలే జీవి తం మహిళలకు గొప్ప సందే శం ఇస్తుంది. విద్యే శక్తి చదువు ద్వారాఆత్మవిశ్వాసం,స్వాలం బన సాధ్యమనినిరూపించారు ధైర్యమేమార్పు,సమాజంఎదు రు తిరిగినా సత్యంకోసంనిలబ డడంమహిళలకుఅవసరం..ప్రతి మహిళ తమహక్కులకోసం నిలబడ్డప్పుడే, విద్యావంతురా లు అయినప్పు డే ఆమెకునిజ మైన నివాళి.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా పర్యటించి, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుడు నిర్మించుకుంటున్న ఇంటిని పరిశీలించారు. ఇంటి నిర్మాణ పనుల పురోగతిని గమనించిన కలెక్టర్, లబ్ధిదారుడితో మాట్లాడి పనుల వివరాలను తెలుసుకున్నారు. నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చు, తీసుకున్న రుణ వివరాలు, దశల వారీగా ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధుల కేటాయింపు పరిస్థితి, గతంలో నివసించిన ప్రాంతం, ప్రస్తుతం చేస్తున్న పని తదితర అంశాలపై లబ్ధిదారుడిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, నాణ్యతతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం గిద్ద గ్రామంలో డ్రైనేజీ కాలువలు, రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపు పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. గ్రామంలో పరిశుభ్రత, పారిశుధ్య పరిస్థితులను మెరుగుపర్చేందుకు చేపడుతున్న చర్యలను ఆయన గమనించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేయాలంటే పిచ్చి మొక్కలు, చెత్తను పూర్తిగా తొలగించాలని, గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా నిరంతరం శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా మొక్కల తొలగింపుతో పాటు నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు కలెక్టర్ వెంట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఆర్డిఓవీణ, తహసిల్దార్ ఉమలత, డిపిఓ, డి ఎం, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు బియ్యం అందజేసిన ఉపేందర్ రెడ్డి



**ఆలేరు జనవరి 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన చిన్నం రాములు మరణించిన విషయం తెలుసుకున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి శుక్రవారం నాడు కాంగ్రెస్ నాయకుల ద్వారా రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి, తాజా మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, ఉప సర్పంచ్ గాజుల దశరథ యాదవ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గ్యాదపాక దీప, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు అచ్చిని బిక్షపతి, ఎండి మస్తాన్, గ్యాదపాక అరుణ, బుషిగంపల అంజయ్య, కోటగిరి శ్రీహరి, యాదగిరి, గ్యాదపాక కిష్టయ్య, సుధాకర్, యువజన కాంగ్రెస్ నాయకులు గాజుల కరుణాకర్, ఎండి ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మ ృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# మల్లేశం ను కలిసిన సర్పంచ్ గీత రాములు





**ఇబ్రహీంపట్నం జనవరి 2. (అఖండభూమి న్యూస్):** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కప్పపాడ్ గ్రామ నూతన సర్పంచ్ గా విజయం సాధించిన జంగిలి గీత రాములు 2026 ఆంగ్లనూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాడు భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేష్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లేశం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గీత రాములును శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు....

# వాహనాల నిలుపు సముదాయ షెడ్డును ప్రారంభించిన జిల్లా ఎస్పీ...





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలోని వాహన విభాగంలో నూతనంగా నిర్మించిన వాహనాల నిలుపు సముదాయ షెడ్డును జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న పోలీస్ వాహనాలు ఎల్లవేళలా సిద్ధంగా ఉండేలా, క్రమబద్ధంగా నిలిపివుంచే ఉద్దేశ్యంతోనే ఈ వాహనాలు వర్షం, ఎండ వంటి వాతావరణ ప్రభావాలకు లోనుకాకుండా భద్రంగా ఉండే విధంగా ఈ షెడ్డును నిర్మించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ వాహనాలు తక్షణమే అందుబాటులో ఉండటం చాలా ముఖ్యమని, అందుకే ఈ వాహనాల నిలుపు సముదాయ షెడ్డును ఏర్పాటు చేసుకొని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ చర్య వల్ల పోలీస్ స్పందన వేగం మరింత పెరిగి, ప్రజలకు త్వరితగతిన సమర్థవంతమైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నర్సింహారెడ్డి , మోటర్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, ఆర్ఎస్ఐలు , ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సై చౌడయ్యని మర్యాదపూర్వకంగా కలిసిన అడ్వకేట్.అశోక్ నాయక్.



**యర్రగొండపాలెం జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) పి. చౌడయ్యని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన న్యాయవాది దగ్గర ఉండే అడ్వకేట్ నేనావత్. అశోక్ నాయక్.

# దోర్నాల ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిసిన వైసీపీ కార్యదర్శి సింగాప్రసాద్

నియోజకవర్గ పాస్టర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చాట్ల గంగయ్య,



**పెద్ద దోర్నాల జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) వెంకట రమణ ని, ఎమ్మార్వో అశోక్ రెడ్డి నీ, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి సత్కరించిన జిల్లా వైసీపీ కార్యదర్శి సింగా ప్రసాద్ కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పాస్టర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చాట్ల గంగయ్య, పాస్టర్లు యూనియన్ మండల అధ్యక్షులు పూర? జేమ్స్, వైసీపీ మండల పార్టీ ఎగ్జికుటివ్ మెంబెర్ వినుకొండ యేసులు, సింగా బాల కోటయ్య, సింగా మల్లయ్య, సింగ వెంకటేశ్వర్లు, భూదల సుబ్బయ్య, కోడి నాగరాజు పూర?కంటి ఎజ్రా తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సహకార పరపతి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు..





**ఐ. పోలవరం మండలం జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** తిలకుప్ప పి.ఎ.సి.ఎస్ క్యాలెండర్ ను ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు మురమళ్ళ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సొసైటీ చైర్మన్ కడియం వెంకటేశ్వరరావును అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రైతులు పట్ల నిష్పక్షపాతంగా పనిచేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చే నాయకుడిగా పనిచేయాలని కడియం వెంకటేశ్వరరావును సూచించారు. ఈ సందరరేగా ఆయనతో పాటు వచ్చిన సొసైటీ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపి తగు సూచనలు ఇచ్చారు.. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శీలం గోవిందరావు, డిసిసి బ్యాంక్ మేనేజర్ మనోహర్, సొసైటీ సీఈఓ చేకూరి వెంకటేశ్వరరాజు, సత్తి శ్రీను, నీలాద్రి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిక్షమయ్య గౌడు కు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన నాయకులు....



**ఆలేరు జనవరి 2. (అఖండభూమి న్యూస్):** 2026 ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాడు హైదరాబాదులోని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ను ఆలేరు నియోజకవర్గంలోని బొమ్మలరామారం, తుర్కపల్లి, యాదగిరిగుట్ట, గుండాల మండలాలకు చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, 2026 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం క ృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.....

# యూరియా కొరతపై నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు



**హైదరాబాద్ జనవరి 2. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి సరిపడా యూరియాను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపిస్తూ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ పక్ష నాయకులు తన్నీరు హరీష్ రావు ఆరోపించారు. శుక్రవారం నాడు పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులకు కలిసి ఆయన రికార్డులు పట్టుకుని నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం క ృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# కుక్కల బెడదను నివారించాలి...

మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం అందజేసిన తాజా మాజీ కౌన్సిలర్ భూపతి....



**ఆలేరు జనవరి 2.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో గల కాంతి నగర్, మెయిన్ రోడ్డు, వివేకానంద నగర్, బండ్రు నరసింహ కాలనీలలో కుక్కలు విపరీతంగా సంచరిస్తూ, చిన్నపిల్లలు, పెద్దలను కలవడం వల్ల రేబిస్ వ్యాధి ఆయనసోకి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సంగు భూపతి అన్నారు. శుక్రవారం నాడు ఆయన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ను కలిసి కుక్కలను నివారించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వీధి కుక్కలు దారి వెంట నడిచే చిన్నపిల్లలను, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను కరిచే ప్రమాదం ఉండడంతో పాఠశాలలకు వెళ్లలేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. కుక్కల బెడదనుండి ప్రజలకు విముక్తి కల్పించాలని ఈ సందరరేగా ఆయన కమిషనర్ను కోరారు. ఆలేరు పట్టణంలో వీధి కుక్కలు వింత రోగాలతో తిరుగుతున్నాయని చెప్పారు. ఆలేరు ప్రజల సంక్షేమం కోసం వీధి కుక్కలను బంధించి, అటవీ ప్రాంతంలో వదిలిపెట్టి, ప్రజలను రక్షించాలని డిమాండ్ చేశారు. సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ త్వరలోనే కుక్కల నివారణ కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు....

# ఘనంగా నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు...!







**నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** నలగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ బోడ స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జిల్లా డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత,ముఖ్యఅతిథిగా హాజరైనారు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్ల పంపిణీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ యువత రైతులకు మేధావులకు ఆదర్శంగా నిలిచిన ఎంపీ రఘువీర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని కొనియాడారు. రాజకీయాల్లో ప్రజలతో మమేకమై రాష్ట్ర రాజకీయాలను శాసించిన జానారెడ్డి రాజకీయ వారసుడుగా నేడు ప్రశంసలు అందుకుంటున్న రఘువీర్ రెడ్డి దేశంలో అత్యధికమైన మెజార్టీతో గెలుపొందారని అలాంటి నాయకుడి అడుగుజాడల్లో కాంగ్రెస్ నడుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కన్నారావు ,కిన్నెర శీను, అంబటి సోమన్న, ఎండి ముంతాజ్ అలీ, సుధాకర్ చింతమల్ల, వెంకటయ్య జిల్లా వెంకటేశ్వర్లు, రాంబాబు నాయుడు, జిల్లాపల్లి పరమేష్, గౌతమ్, రాజేందర్రెడ్డి, లింగయ్య ,పుట్టా వెంకన్న గౌడ్ ,దయాకర్ గౌడ్, ముచ్చపోతుల శ్రీనివాస్, కాటం వెంకన్న, గాజుల శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్, సైదులు, సంతోష్ ,శరత్, వినీత్, కౌశిక్ ,తదితరులు పాల్గొన్నారు..

# ప్రపంచంలోనే నంబర్ 1.. సుప్రీంకోర్టు రికార్డు..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** భారత సుప్రీంకోర్టు 2025లో సరికొత్త చరిత్ర స ృష్టించింది. గత ఏడాది దేశ అత్యున్నత న్యాయస్థానం మొత్తం 75,280 కొత్త కేసులను స్వీకరించగా, అందులో 65,403 (87%) కేసులను పరిష్కరించి రికార్డు నెలకొల్పింది. అమెరికా, బ్రిటన్ దేశాల సుప్రీంకోర్టుల కంటే ఇది ఎంతో మెరుగైన ఫలితం. నవంబర్ 2024లో బాధ్యతలు చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి (సి జె ఐ) జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలో ఈ వేగం పుంజుకుంది.

# క ృష?, గోదావరి నది జలాలపై జరిగిన వివరణలో పాల్గొన్న పల్లె....



**ఆలేరు జనవరి 2 (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క ృష?, గోదావరి నది జలాలపై జరిగిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమం లో టిపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి టిపిసిపి ప్రధాన కార్యదర్శి, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి పల్లె శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ క ృష?, గోదావరి నది జలాల వినియోగంపై ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను తుది కొట్టారు.....


# రైతుల భూములపై పాలకుల ఫోటోలు ఎందుకు
# రాజముద్రతోనే కొత్త పాస్ పుస్తకాలు - స్పీకర్ అయ్యన్న పాత్రుడు

- గత ఐదేళ్లలో భూ రికార్డులు చిందరవందర...

- వాటిని సరిచేసే బాధ్యత మాదే -

నర్సీపట్నంలో పాస్ పుస్తకాల పంపిణీలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు





**నర్సీపట్నం జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** రైతుల భూములకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలపై రాజకీయ నాయకుల ఫోటోలు ఉండకూడదని, ప్రభుత్వ అధికారిక చిహ్నమైన 'రాజముద్ర'తోనే ఇకపై పాస్ పుస్తకాలు జారీ చేస్తామని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. గురువారం నర్సీపట్నం స్థానిక మార్కెట్ యార్డులో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని, ఇష్టారాజ్యంగా పాస్ పుస్తకాలు ముద్రించి రైతులను ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. తాతల తండ్రుల నాటి నుంచి వస్తున్న రైతుల భూములకు, పాలకుల ఫోటోలు ముద్రించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ విధానానికి స్వస్తి పలుకుతూ, కూటమి ప్రభుత్వం కేవలం 'రాజముద్ర' తో కూడిన పుస్తకాలను తీసుకువచ్చిందని తెలిపారు. కొత్తగా ఇస్తున్న పాస్ పుస్తకాలలో అధునాతన టెక్నాలజీని ఉపయోగించామని స్పీకర్ తెలిపారు. ప్రతి పాస్ పుస్తకంపై క్యూఆర్ కోడ్ ఉంటుందని, స్మార్ట్ ఫోన్ ద్వారా ఈ కోడ్ స్కాన్ చేస్తే భూమికి సంబంధించిన పూర్తి వివరాలు కనిపిస్తాయని వివరించారు. దీనివల్ల రికార్డుల ట్యాంపరింగ్, ఒకరి భూమిని మరొకరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం వంటి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో భూ రీ-సర్వే కార్యక్రమం జరుగుతోందని, తప్పులన్నీ సరిదిద్ది రైతులకు న్యాయం చేస్తామని స్పీకర్ హామీ ఇచ్చారు. నర్సీపట్నంలో ఈ ఒక్కరోజే 16,209 పుస్తకాలు సిద్ధం చేశామని, ఇకపై రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సచివాలయాల ద్వారా వారి గ్రామాలకే వచ్చి పాస్ పుస్తకాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సూర్యచంద్ర, జడ్పిటిసి రమణమ్మ, ఆర్డీవో వి.వి. రమణ, నాలుగు మండలాల తాసిల్దార్లు, ఎంపీపీలు, పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## మల్యాల పంప్ హౌస్ ను పరిశీలించిన నందికొట్కూరు మున్సిపాలిటీ కమిషనర్.... జి. వెంకటరమణారెడ్డి



**నందికొట్కూరు జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు మునిసిపల్ కమీషనర్ జి.వెంకటరామిరెడ్డి నందికొట్కూరు పట్టణం కు త్రాగునీరు సరఫరా చేయు మాల్యాల దగ్గర ఉన్న పంపు హౌస్ ను కమిషనర్ పరిశీలిచడమైనది . ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ నందికొట్కూరు పట్టణంలో అన్ని ఏరియాలలో నీటి సరఫరా సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ఎటువంటి ఆటకం లేకుండా నీటి సరఫరా చేయాలి పట్టణంలోని ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంక్స్ మరియు జి ఎల్ ఎస్ ఆర్ ట్యాంక్స్ ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేయించాలి వాటర్ వర్క్స్ సిబ్బంది ప్రతి లైన్ కు తిరిగి వాటర్ వెస్ట్ కాకుండా ఎక్కడైనా లికేజీ లు ఉంటే తక్షణమే రిపేరి చేయాలి ఈ కార్యక్రమం లో మునిసిపల్ డి ఈ నాసిర్ మునిసిపల్ ఎ ఈ దినేష్ కుమార్ ఫిట్టర్, ఎలక్ట్రిషన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు సెంట్రల్ జైలు లో పిన్నెల్లి సోదరులు ను పరామర్శించిన ఎమ్మెల్యే





**యర్రగొండపాలెం జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ శుక్రవారం నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామక ృష?రెడ్డిని మరియు ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డిని పరామర్శించారు. అనంతరం జైలు వెలుపల మీడియాతో మాట్లాడారు. పిన్నెల్లి రామక ృష?రెడ్డిపై అక్రమ కేసు పెట్టి అన్యాయంగా జైలులో నిర్బంధించారని మండిపడ్డారు.దాడులు చేసేది వీళ్లే,మళ్లీ తమపైనే దాడులు చేస్తున్నారంటూ కేసులు పెట్టేదీ వీళ్లే అని చంద్రశేఖర్ ధ్వజమెత్తారు.రాష్ట్రంలో ఇంత దారుణంగా పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. అనంతరం నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డిని వారి స్వగ ృహం నందు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్



**యర్రగొండపాలెం జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రతి వారం ప్రజాసమస్యలు పరిష్కరించేందునిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమం పట్టణంలోని స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ ఇంచా ర్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ని యోజకవర్గ వ్యాప్తంగా పలు సమస్యలపై వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజి, పెన్షన్లు,గ ృహనిర్మాణం,ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యా యుల కొరత వంటి వివిధ రకాల సమస్యలపై వచ్చిన అర్జీలను కొన్నింటిని ఫోన్ ద్వారా అధికారులకు చెప్పి అక్కడికక్కడే పరిష్కరించారు. మిగతా అర్జీలను ఆయా శాఖల అధికారులకు పంపించి వీలైనంత త్వరగా సమ స్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి సమస్యను అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కారానికి క ృషి చేస్తామని హామీ ఇచ్చా రు. ఈ సందరరేగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజ లు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించట మే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కా ర్యక్రమంలో మండల టీడీ పీ అధ్యక్షుడు చిట్యాల వెంగళ రెడ్డి, నాయకులు చేకూరి సుబ్బారావు, తోట మహేష్ నాయుడు, వేగినాటి శ్రీనివాస్,బివి సుబ్బారెడ్డి, మంత్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవ్ టీజింగ్ పై విద్యార్థినిలకు అవగాహన

-ఈవ్ టీజింగ్ చేస్తే భయపడకుండా షీ టీంకు ఫిర్యాదు చేయాలి..

-ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్..





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మహిళల పట్ల సభ్యంగా ప్రవర్తించిన, ఈవ్ టీజింగ్ చేసిన షీటీంకు సమాచారం ఇవ్వాలని ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని బాలికల గర్ల్స్ హైస్కూల్లో విద్యార్థినిలకు ఈవ్ టీజింగ్ పై అవగాహన సదస్సును నిర్వహించి ఆర్మూర్ సబ్ డివిజన్ షీ టీం సభ్యులు విగ్నేష్, సుమతి లు మాట్లాడుతూ విద్యార్థినిలు, ఉద్యోగినిలు, మహిళలు ఈవ్ టీజింగ్ వేధింపులకు గురైతే పోలీసు శాఖ వారు ఏర్పాటు చేసిన షీ టీంకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈవ్ టీజింగ్ కు గురైన వారు భయపడకుండా 8712659795 షీ టీం నెంబరుకు సమాచారం ఇస్తే రక్షణ కల్పిస్తామన్నారు. లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. క్యూఆర్ కోడ్ ద్వారా షీ టీం వారికి ఫిర్యాదు చేసే విధానాన్ని వివరించారు. ఈ అవగాహన సదస్సులో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు కాంచన, ఉపాధ్యాయినీలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అన్ని విధాల అండగా ఉంటాం...!

వార్డు సభ్యుడు ఆనగంటి క ృష?



**ప్రతినిధి కురుపాటి గణేష్ మునుగోడు జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు మండలం లో పలివెల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి తోడుగా నిలుస్తానని గ్రామ వార్డు సభ్యుడు ఆనగంటి క ృష? అన్నారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులకు పలకలు, పెన్నులు మరియు ఉపయోగపడే పాఠ్య సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యా వ్యవస్థ ప్రభావాన్ని తగ్గించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి తన వంతు క ృషి చేస్తానన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు రావాలంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువు ప్రోత్సహించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెరుకు సునీత, సైదులు, వార్డు సభ్యులు కొండూరి మాధవి, బత్తుల శేఖర్, గోసుకొండ మల్లేష్, ప్రధానోపాధ్యాయులు ఆదే సత్యనారాయణ, ఉయ్యాల సోమయ్య, నాయకులు దాడి జితేందర్ రెడ్డి, సొల్లేటి నరసింహ చారి, రాజేందర్ రెడ్డి, రాము, శ్రీనివాసు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

## అబాకస్ లో రాష్ట్రస్థాయికి శ్రీ భాషిత విద్యార్థులు ఎంపిక



-రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం గర్వకారణం..

-కరస్పాండెంట్ పోలపల్లి సుందర్..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాల విద్యార్థులు అబాకస్ పోటీలలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ అన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి అబాకస్ పోటీలలో శ్రీ భాషిత పాఠశాల విద్యార్థులు రిశ్విత్, భూమేష్ చంద్ర అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ఈ ఘనత సాధించాలని అన్నారు. దీక్ష, కౌశిక్, నయాన్ష్, వైషిత, హన్సిక లకు కన్సోలేషన్ బహుమతులు వచ్చాయన్నారు. సంఖ్య నైపుణ్యం, వేగం, కచ్చితత్వం వంటి అంశాలలో విద్యార్థులు చూపిన ప్రతిభకు న్యాయ నిరీ?తలు ప్రశంసలు కురిపించారన్నారు. అబాకస్ నేర్చుకోవడం వల్ల మెదడు చాలా చురుగ్గా పనిచేస్తుందని, అంతేకాకుండా జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం మెరుగుపడతాయన్నారు. రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి సహకరించిన అబాకస్ ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తామన్నారు. ఈ సందరరేగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు, కన్సోలేషన్ బహుమతులు పొందిన విద్యార్థులకు కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ అభినందించారు.

## కేఎల్ఆర్ కాలేజీ బస్సు ప్రమాద సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి



- ఇలాంటి ప్రమాద సంఘటనలు పునరావ ృతం కాకుండా చర్యలు తీసుకోవాలి

- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి,బాధితులకు న్యాయం చేయాలి

- సామాజిక సేవకులు కర్నే బాబురావు డిమాండ్

**అశ్వాపురం,జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** కేఎల్ఆర్ కాలేజీ బస్సు ప్రమాద సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలనీ ఇలాంటి ప్రమాద సంఘటనలు పునరావ ృతం కాకుండా చూడాలని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలనీ బాధితులకు న్యాయం చేయాలనీ మణుగూరు ఏరియా సామాజిక సేవకులు కర్నే బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం ఉదయం భద్రాద్రి కొత్తగూడెం మొండికుంట అటవీ ప్రాంతంలో కేఎల్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల బస్సు బోల్తా సంఘటన నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న మణుగూరు ఏరియా సామాజిక సేవకులు కర్నే బాబురావు సంఘటన ప్రాంతాన్ని సందర్శించి అనంతరం భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న విద్యార్థిని విద్యార్థులను ఆయన పరామర్శించి వారి నుంచి సమాచారాన్ని సేకరించారు.ఈ సందరరేగా మాట్లాడతూ. తను తెలుసుకున్న ప్రాథమిక సమాచారం ప్రకారం డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి ప్రధాన కారణం అని ఆయన తెలిపారు. ప్రమాద నేపద్యం ...భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు నుంచి పాల్వంచ వైపు వెళ్తున్న కేఎల్ఆర్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల బస్సు ఎర్రమతల్లి గుడి అటవీ ప్రాంతానికి చేరుకోగానే డ్రైవర్ నియంత్రణ కోల్పోయిన కారణంగా ఒక్కసారిగా బోల్తా పడింది.ఈ దురెటనలో పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 60 మంది ఉన్నట్లుగా తెలుస్తోంది.విద్యార్థులను చూసి ప్రత్యక్ష సాక్షులు కన్నీటి పర్యంత మయ్యారు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు,ఆ దారిలో వెళ్తున్న ప్రయాణికులు స్పందించి సహాయక చర్యలు చేప ట్టారు. గాయపడిన విద్యార్థులను అత్య వసర వాహనాల్లో భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.ప్రస్తు తం అక్కడ వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు.గాయపడిన వారిలో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్న ట్లుగా తెలుస్తోంది.ప్రమాదం విషయం తెలిసిన వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారని తెలిపారు.మరోవైపు బస్సు ఫిట్నెస్ తనిఖీలను చెక్ చేయాల్సిన రవాణా శాఖ అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఫలితంగా ఇలాంటి సంఘటన చోటుచేసుకున్నాయని ఆయన అన్నారు.ఈ విషయమై ఇప్పటికే తను అనేకసార్లు ఉన్నత అధికారులకు ఫిర్యాదు కూడా చేశానని ఇప్పటికైనా సంబంధిత అధికారులు బస్సు ప్రమాదాలపై ద ృష్టి సారించాలని,సరైన డ్రైవింగ్ అలవాటు లేని డ్రైవర్లు ,ఫిట్నెస్ లేని బస్సులను సరైన ధ్రువ పత్రాలు లేని వాటిని సీజ్ చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థుల ప్రమాదానికి కారణంపై సమగ్ర విచారణ జరిపించాలని ఇలాంటి ప్రమాద సంఘటనలు పునరావ ృతం కాకుండా చూడాలని బాబురావు డిమాండ్ చేస్తున్నారు.

## కన్న కూతురిపై కత్తితో దాడి చేసిన తండ్రి



**దమ్మపేట, జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** కన్న కూతురిపై ఓ వ్యక్తి కత్తితో దాడి చేసిన విషాద సంఘటన గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటుచేసుకుంది స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి...భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దమ్మపేట మండలంభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దమ్మపేట మండలానికి చెందిన దుర్గారావు అనే వ్యక్తి తరచూ మద్యం తాగుతూ భార్యతో గొడవ పడుతూ ఉండేవాడు ఈ నేపథ్యంలో గొడవలు పడద్దని వారించిన కూతురు తిరుపతమ్మ పై గురువారం రాత్రి తండ్రి కత్తితో దాడి చేసి పారిపోయినట్లు సమాచారం దాడిలో గాయపడిన తిరుపతమ్మను స్థానికులు గమనించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రజా క్షేమం కోసం మరో ముందడుగు వేసిన

- లంకమల్లారం సర్పంచ్ పూనెం రమేష్



**మణుగూరు, జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లంకమల్లారం గ్రామపంచాయితీలో ప్రజల ఆరోగ్య ద ృష్ట్యా వ్యాయామం కోసం పిల్లలకు ఆట స్థలం కోసం, పంచాయితీ సమావేశాలకు, పల్లె పరిశుభ్రత చేస్తూ.. శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో చెత్త,చెదరంను డోజర్ ట్రాక్టర్ తో లంకమల్లారం పంచాయితీ సర్పంచ్ పూనెం రమేష్ తన సొంత ఖర్చులతో పరిశుభ్రంగా చేయించడం జరిగింది. అనంతరం పంచాయితీలోని నూతనంగా మొక్కల పెంపకాన్ని ఏర్పాటు చేస్తూ...పల్లెలకు ప్రక ృతే అందం అని భావించి,ప్రక ృతి వనం కోసం,జనం క్షేమం కోసం, స్వఛ్ఛమైన ఆక్సిజన్ అందించేందుకు నర్సరీని ప్రారంభోత్సవం చేయడం జరిగింది. పంచాయితీ కార్యాలయంకు చేరువలోవున్న రహదారి అధ్వానంగా ఉండి రాకపోకలకు అధికారులు,స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్న సందరాన్నీ గమనించిన సర్పంచ్ పూనెం రమేష్ వెంటనే స్పందించి గ్రావెల్ రోడ్డు పోయించడంమైనది. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వెంటవెంటనే పనులు చేయడంపట్ల ప్రజలు ఎంతో సంతోషపడుతున్నారు. ముందు ముందు రోజుల్లో కూడా ఇలానే మరెన్నో సమస్యలు పరిష్కారం చేస్తూ తిరుగులేని నాయకుడిగా...ప్రజా సేవకుడిగా నిలవాలని ఆకాంక్షిస్తూ.. ఆశీర్వదించడం జరిగింది.పలు కార్యక్రమాల్లో ప్రజల మనసులో తనదైన ముద్ర వేసుకుంటూ.. సుస్థిర స్థానం సంపాదించుకుంటున్నాడు మన సర్పంచ్ పూనెం రమేష్.

## భద్రాచలంలో స్కూల్ బస్సు డ్రైవర్లకు 'డ్రంక్ అండ్ డ్రైవ్' తనిఖీలు





**భద్రాచలం, జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థుల భద్రతే లక్ష్యంగా భద్రాచలం పట్టణ పోలీసులు తనిఖీలు చేపట్టారు. స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులను తీసుకెళ్లే స్కూల్ బస్సు మరియు ఆటో డ్రైవర్లకు పట్టణ ఎస్ఐలు స్వప్న,శ్యామ్ శుక్రవారం 'డ్రంక్ అండ్ డ్రైవ్' పరీక్షలు నిర్వహించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని,డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందరరేగా పోలీసులు హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

### విద్యార్థులకు 'గుడ్ టచ్ - బ్యాడ్ టచ్'పై అవగాహన..

తనిఖీల అనంతరం ఎస్ఐ స్వప్న పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు.ప్రస్తుత సమాజంలో పిల్లలు ఎదుర్కొంటున్న వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, వారికి 'గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్' (మంచి స్పర్శ - చెడు స్పర్శ) గురించి వివరంగా వివరించారు.

### ఎస్ఐ స్వప్న విద్యార్థులకు ఇచ్చిన సూచనలు

ఎవరైనాఅపరిచిత వ్యక్తులుమిమ్మల్ని అసభ్యంగా తాకినప్పుడు భయపడకుండా వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలి.అపరిచితులు ఇచ్చే తినుబండారాలను తీసుకోకూడదు.?ఏదైనా ఆపద కలిగితే వెంటనే డయల్ '100'కు సమాచారం ఇవ్వాలని సూచించారు.విద్యార్థుల భద్రత విషయంలో అటు పాఠశాల యాజమాన్యం,ఇటు తల్లిదండ్రులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరారు.

## సుదర్శన్ రెడ్డి గారు నూతన సంవత్సర శుభాకాంక్షలు

-అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి ఆర్మూర్ అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సరం శు భాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కొనసాగించిన జోరునే వచ్చే మున్సిపల్ ఎన్నికల్లోను అదే జోరును కొనసాగించి 36 లో 30 వార్డులను గెలవడం ఖాయమని, మళ్లీ ఆర్మూర్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండాను ఎగిరేస్తామని సుదర్శన్ రెడ్డితో అయ్యప్ప శ్రీనివాస్ ఆత్మవిశ్వాసంతో చెప్పారు.

## హనుమాన్ సుందరకాండ పారాయణం లో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల దంపతులు...





**డోన్ ప్రతినిధి జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** డోన్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యవంతంగా, శాంతి సమ ృద్ధులతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ధర్మపత్ని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించిన శ్రీ హనుమాన్ సుందరకాండ పారాయణం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని తెలుగులో మొట్టమొదటిసారిగా సుందరకాండ పర్యాయాన్ని రచించి గానం చేసిన ఎం.ఎస్. రామారావు గారి మనవడు శ్రీ శ్రీనివాస్ స్వామిజీ గారు భక్తి శ్రద్ధలతో, వేద మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే హనుమంతుడిని ప్రత్యేకంగా ప్రార్థించి, నియోజకవర్గ ప్రజల సంక్షేమం, శాంతి భద్రతలు, అభివ ృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవనీయులు డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ,కోట్ల నివేదితమ్మ , పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సుందరకాండ పారాయణం అనంతరం స్వామిజీ ఆశీర్వచనాలు అందించగా, కార్యక్రమం భక్తి వాతావరణంలో ప్రశాంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమం ఈరోజు మొదలుకొని జనవరి 8 వరకు ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు జరుగుతుందని, కావున భక్తులు పాల్గొని క ృపాకటాక్షలు పొందగలరని తెలిపారు.

## తప్పులు చేసిన వారు శాసనసభలో ప్రభుత్వాన్ని ఎలా నిలదీస్తారు.....

హరీష్ రావు లక్ష్యంగా కవిత కామెంట్లు....



**హైదరాబాద్ జనవరి 2. (అఖండభూమి న్యూస్):** బిఆర్ఎస్ నేత హరీష్ రావును లక్ష్యంగా చేసుకొని ఎమ్మెల్సీ కవిత మరోసారి ఆరోపణలు చేశారు. అసెంబ్లీలో తప్పులు చేసిన వారు ఏం మాట్లాడతారు అంటూ ఘాటుగా ప్రశ్నించారు. ప్యాకేజీలు అమ్ముకున్న ట్రబుల్, బబుల్ షూటర్ లాంటివారు ప్రజలకు ఏం చెబుతారని నిలదీశారు. మోసం చేసిన వ్యక్తికే బీఆర్ఎస్ లో డిప్యూటీ లీడర్ పదవి ఇస్తే ఎలా పార్టీ బాగుపడుతుందని ప్రశ్నించారు. ఇలాంటి నేతల కారణంగానే బిఆర్ఎస్ పార్టీ దెబ్బతింటుందని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ పార్టీకి నిజమైన ప్రత్యామ్నాయంగా జాగ ృతి సంస్థ నిలుస్తుందని స్పష్టం చేశారు. నీళ్ల అంశంపై కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. నీళ్ల గురించి కెసిఆర్ కు ఎక్కువ అవగాహన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలుసా, హరీష్ రావుకు ఎక్కువ తెలుసా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. అసెంబ్లీలో చర్చల పేరుతో అసలు నిజాలు బయటకు రావడంలేదని అనుమానం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ప్రస్తుతం మ్యాచ్ ఫిక్సింగ్ నడుస్తోందని కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకవైపు, మరోవైపు బబుల్ షూటర్ ఉండి వ్యవహారం నడుస్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. బబుల్ షూటర్ లేని బిఆర్ఎస్ పార్టీ అయితేనే బాగుపడుతుందని అన్నారు....

# యానాం ఫెర్రీస్పాట్ లాడ్జిలలో ప్రభుత్వ ఉద్యోగి వాడ్రేవు శ్రీను,ఒక పత్రిక విలేఖరి సహకారంతో పేకాటలు వ్యభిచారాలు

**యానం జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ ఉద్యోగిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న వాడ్రేవు శ్రీను ఒక పత్రికవిలేఖరి సహకారంతో మరియు యానం పోలీసు ఉన్నతాధికారులు మరియు మాజీ ఎమ్మెల్యే మల్లాడి క ృషా?రావు అండదండలతో యానం ఫెర్రీ స్పాట్ లాడ్జిలలో నిబంధనలకు విరుద్ధంగా పేకాటలు మరియు వ్యభిచారాలు నిర్వహిస్తున్నాడని బహిరంగంగా చర్చించుకుంటున్న ప్రజలు..యానం బీచ్ రోడ్ జీసస్ స్టాట్యూ దగ్గరలో ఉన్న ఫెర్రీ స్పాట్ లాడ్జిల పేరుతో సుమారు 3 లాడ్జీలను నిర్వహిస్తున్న యానం మార్కెట్ కమిటీ ప్రభుత్వ కార్యాలయంలోతూకం వేసేవ్యక్తికి సహాయకుడుగా సుమారు 40 వేల జీతం తీసుకుంటూ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న వాడ్రేవు శ్రీను ఈవ్యక్తి మాజీ ఎమ్మెల్యే మల్లాడి క ృషా?రావు అనుచరుడని ఇతను ఫెర్రీ స్పాట్ లాడ్జిలలో అసాంఘిక(పేకాటలు వ్యభిచారాలు) కార్యక్రమాలను నిర్వహిస్తూ ఒకరోజుకు సుమారు కోటి రూపాయల పేకాటలు జరుగుచున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి...ఈలాడ్జిలకు యానం మున్సిపాలిటీ,టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, అగ్నిమాపక సిబ్బంది తదితర ప్రభుత్వశాఖల అనుమతులు లేకుండా లాడ్జీలను నిర్వహిస్తున్న వైనంపై గతంలో





పలువురు ప్రజలు సంబంధిత ఉన్నతాధికారులకు మరియు పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాడ్రేవు శ్రీను కే అండగా దండలుగా నిలుస్తూ మామూళ్ల మత్తులో ఉన్నతాధికారులు- పోలీసులా?అని వాపోతున్న ప్రజలు.. గతంలో యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ పేకాట క్లబ్బులు నిర్వహించకపోయినా నిర్వహిస్తున్నారని నిందలు మోపిన మాజీ ఎమ్మెల్యే మల్లాడి క ృషా?రావు/అనుచరులు గొల్లపల్లిపై ఎన్నెన్నో ఆరోపణలు చేసి యానాం ప్రజలను తప్పుదారి పట్టించారని,ఇప్పుడు మాజీ ఎమ్మెల్యే మల్లాడి క ృషా?రావు అనుచరుడే ఈలాడ్జీలలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటే మల్లాడి కృషా?రావు ఎందుకు నోరుమెదపడం లేదని బహిరంగంగా చర్చించుకుంటున్న ప్రజలు...ఏది ఏమైనా యానం ఫెర్రీ స్పాట్ మరియు బైపాస్ త్రీమంకీస్ బార్ అండ్ రెస్టారెంట్,స్కై బార్ వెనకాల బిల్డింగ్, కనకాలపేట చివరన ఓల్డ్ క్లబ్ బిల్డింగ్ మరియు పలులాడ్జిలో అసాంఘిక కార్యక్రమాలుకూడా జరుగుతున్నాయని వీటిపైన కూడా యానం ప్రాంతీయ పరిపాలనాధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్ మరియు సూపరింటెండెంట్ పోలీసుఅధికారులు స్పందించి అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్న లాడ్జిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుకుంటున్నారు.

# చెంచు మహిళలకు ఉపాధి కల్పన ప్రభుత్వ లక్ష్యం



ఐటీడీఏ పీవో కె వెంకట శివ ప్రసాద్,టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు




**యర్రగొండపాలెం జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** పట్టణానికి సమీపంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ ద్వారా నిర్వహిస్తున్న గిరిజన సమీక ృత ఉపాధి శిక్షణ కేంద్రంలో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో శుక్రవారం ఐటీడీఏ పీవో కె వెంకట శివ ప్రసాద్ తో కలిసి యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.శిక్షణ కేంద్రంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 60 మంది చెంచు మహిళలకు ప్రభుత్వం ద్వారా మంజూరైన కుట్టు మిషన్లు, సర్టిఫికెట్ లు అందజేశారు.ఈ సందరరేగా గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చదువుకున్న చెంచు యువతకు ఉపాధి కల్పించి వారికి ఆర్థిక భరోసా కల్పిస్తే కుటుంబాలను పేదరికం నుండి బయటకు తీసుకొని రావచ్చు అనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీడీఏ ప్రాజక్ట్ కు అవసరమైన నిధులు మంజూరు చేస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టి చెంచు యువత జీవన స్థితిగతులపై ప్రత్యేక ద ృష్టి పెట్టారని అన్నారు.నియోజకవర్గంలో ఎనిమిది వేల పై చిలుక చెంచు కుటుంబాలు ఉన్నాయన్నారు.ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక పరమైన లబ్దిని అందించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద ృష్టికి తీసుకెళ్లి చెంచుల అభివ ృద్ధికి క ృషి చేస్తానని తెలిపారు.ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్న ఎస్సి,ఎస్టీ ప్రజలు అధికంగా ఉన్నారని పార్టీలకు అతీతంగా వారి అభివ ృద్ధికి సహకరించాలని కోరారు.బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివ ృద్ధి చెందినప్పుడే సమాజంలో మార్పులు వస్తాయని,అప్పుడే వారు అభివృద్ధి చెందినట్లు అన్నారు.చెంచు యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం శిక్షణ కేంద్రం ద్వారా అనేక కార్యక్రమాలు అమలుచేస్తుందని ప్రతి నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీడి పిక్లా నాయక్,ఏపీవో సురేష్,శిక్షణ కేంద్రం అధికారి రామక ృష?,టీడీపీ మండల కన్వీనర్ చిట్యాల వెంగళ రెడ్డి,చేకూరి సుబ్బారావు,నాయకులు తోట మహేష్ నాయుడు,మంత్రు నాయక్,వేగినాటి శ్రీనివాస్,చెవుల అంజయ్య,కొత్తమసు సుబ్రహ్మణ్యం,వెంకట కోటయ్య,కేసనపల్లి మల్లికార్జున,పెరుమాళ్ళ మల్లికార్జున రావు,కాకర్ల కోటయ్య,పేరం రమణా రెడ్డి,మేడగం సుబ్బారెడ్డి,ఈదన్నా,ట్రైనర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# చింతూరు ఏజెన్సీ పరిధిలో 104 నిరసన సెగ

**చింతూరు డివిజన్ న్యూస్ రిపోర్టర్ యర్రం కాశి జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 104 లో ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అన్ని జిల్లా లో సీఐటీయూ కార్యాలయం లో సిఐటియూ పోలవరం జిల్లా గిరిజన సంఘం అధ్యక్షులు సీసం సురేష్ ఆధ్వర్యంలో అనుబంద సంఘాల అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయటం జరిగినది. భవ్య యాజమాన్యం 104 ఉద్యోగుల కు తీవ్రమైన అన్యాయం చేస్తుంది అని. ఉద్యోగులకు సమస్యలు పెరిగిపోయాయి అని. ఎన్ని సార్లు యాజమాన్యం ని కలిసి సమస్య లు పరిస్కారం కోసం ప్రయత్నం చేసినా ఫలించలేదు అని తీవ్రంగా ఖండించారు.. కావున తప్పని పరిస్థితి ల్లో 104 ఉద్యోగులు అందరూ కూడా రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. డిసెంబర్ 19వ తేదీనుండి జనవరి 2026 6వ తేదీ వరకు ముందస్తు నోటీసు జారీ చేసి వివిధ రూపాల్లో మా నిరసన కార్యక్రమాలు చేస్తూ వున్నాము అని. మా సమస్యలు పరిస్కారం కాకపోతే మరింత ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని తెలియజేసారు..ఈ నిరసన కార్యక్రమాలు లో భాగం గా జిల్లా సీఐటీయూ కార్యాలయం లో అన్నీ సీఐటీయూ అనుబంధ సంఘాల తో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. సీసం సురేష్ మాట్లాడుతూ భవ్య యాజమాన్యం తగ్గించిన వేతనాలు సవరించి పూర్తి వేతనాలు చెల్లించాలి అని, దానితో పాటుగా ప్రభుత్వం కూడా జీతాలు పెంచే ఆలోచన చెయ్యాలి అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు కోట్ల పవన్ కుమార్ మాట్లాడుతూ తొలగించిన క్యాజువల్ లీవ్ లు పునారిద్దరించాలి అన్ని ప్రభుత్వ సెలవు 104 కి కూడా వర్తింప చెయ్యాలి అని డిమాండ్ చేశారు. ఆదివాసీ ఉద్యగుల అసోసియేషన్ నాయకురాలు మానె జయ మాట్లాడుతూ తొలగించిన బఫర్ సిబ్బందిని తిరిగి నియమించి ఉద్యోగుల మీద పని ఒత్తిడి తగ్గించాలి. ఇప్పుడున్న పూల్ విధానం సరి అయింది కాదు కావున పునరాలోచన చెయ్యాలి అని అన్నారు. కోశాధికారి వర ప్రసాద్ మాట్లాడుతు 104 లొ పనిచేస్తూ 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న డ్రైవర్ లకు స్లాబ్ అమలు కి చర్యలు తీసుకోవాలి.అదే విదంగా 104 డేటా ఎంట్రీ ఆపరేటర్ కి ప్రభుత్వ ఔట్ సోర్సింగ్ %+ ా.అశీ%. 7. ప్రకారం 18,500 వేతనాలు ప్రభుత్వం సవరించాలి అని తెలియచేసారు ఐద్వా జిల్లా నాయకురాలు ,మాజీ జడ్పీటీసీ పర్సన్ ముర్రం రంగమ్మ మాట్లాడుతూ భవ్య యాజమాన్యం 104 మీద చేస్తున్న చర్యలు మీద ప్రశ్నించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీద అక్రమ సస్పెన్షన్ రద్దు చెయ్యాలి లేకపోతే ఉద్యమం మరింత తీవ్ర తరం చేస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో 104 ఉపాధ్యక్షులు కోట్ల పవన్ కుమార్ మరియు 108 వాహన నాయకులు సురేష్ , డివిజన్ లీడర్ అల్లి మనోహర్, రవ్వ శశి ప్రకాష్ ఇతరులు పాల్గొన్నారు.




# అధికారులలో సమన్వయ లోపం - చెరువుకు శాపం



-ఎఫ్ టి ఎల్ ను గుర్తించి హద్దులు పాతిన అధికారులు..

-సంయుక్తంగా సర్వే చేసిన నీటిపారుదల, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు..

-ట్రెంచ్ కటింగ్ కొట్టాలి, చెరువు స్థలాన్నీ కాపాడాలి..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** పట్టణం కోటార్మూర్ లోని పెద్ద చెరువు స్థలంతోపాటు ఎఫ్ టీ ఎల్ స్థలంలో కందకం (ట్రెంచ్ కటింగ్) కొట్టించడంలో నీటిపారుదల, రెవెన్యూ, మున్సిపల్ అధికారుల మధ్య సమన్వయం లోపించింది. కొటార్మూర్ లోని పెద్ద చెరువు స్థలం ఆక్రమణకు గురవుతుందనే ఫిర్యాదు మేరకు అప్పటి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నీటిపారుదల, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు 10 నెల క్రిందట సంయుక్త సర్వే చేశారు. నీటిపారుదల శాఖ డి క ృష?మూర్తి, ఏఈ నాగరాజు, రెవెన్యూ శాఖ నుండి అప్పటి తహసిల్దార్ గజానన్, మండల సర్వేయర్ రత్నాకర్, ఆర్ఐ దశరథ్, అప్పటి మున్సిపల్ కమిషనర్, రాజు, టిపిఓ ఆంజనేయులు సర్వేలో పాల్గొన్నారు. మూడు శాఖల అధికారులు మూడు రోజులపాటు పెద్ద చెరువు స్థలంతో పాటు ఎఫ్.టి.ఎల్ స్థలాన్ని సర్వే చేసి గుర్తించారు. గుర్తించిన చెరువు, ఎఫ్టిఎల్ స్థలాన్ని కొలతలు చేసి రాళ్లతో హద్దులు పాతారు. హద్దులు పాతి ఆ తర్వాత కందకం కొట్టించడం మరిచారు. వాస్తవానికి హద్దులు పాతిన తర్వాత తిరిగి చెరువు స్థలం ఆక్రమణ గురి కాకుండా ఉండడానికి, ఎఫ్ టి ఎల్ లో నిర్మాణాలు జరగకుండా ఉండడానికి ట్రెంచ్ కటింగ్ చేయించాలి. ఏం జరిగిందో తెలియదు కానీ హద్దురాళ్ళు పెట్టిన తర్వాత కందకం కొట్టించలేదు. మూడు శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంతో కందకం కొట్టించలేదు. నీటిపారుదల శాఖ అధికారులు రెవెన్యూ వారు చేయించాలని పేర్కొంటున్నారు. రెవెన్యూ అధికారులేమో నీటిపారుదల శాఖకు చెందిన స్థలంలో తామెల కందకం కొట్టిస్తామని ప్రశ్నిస్తున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు సమాచారం ఇస్తే చెరువు వద్దకు వచ్చి సహకరిస్తామని చెబుతున్నారు. పట్టణంలో చెరువు ఉన్నందున మున్సిపల్ శాఖ వారు జెసిబితో ట్రెంచ్ కటింగ్ చేయించాలని నీటిపారుదల శాఖ అధికారులు అంటున్నారు. అయితే కందకం కొట్టించాలని తమకు ఇప్పటివరకు ఎవరు చెప్పలేదని మున్సిపల్ అధికారులు తెలిపారు. ఇప్పటికైనా మూడు శాఖల అధికారులు సమావేశం ఏర్పాటు చేసుకొని సమన్వయంతో ముందుకు సాగాలి. మూడు శాఖల అధికారులు చెరువు స్థలాన్ని ఎఫ్టిఎల్ లో నిర్మాణాలు జరగకుండా ఉండడానికి సమన్వయం చేసుకొని కందకం కొట్టించాలని స్థానికులు కోరుతున్నారు.

# అంకాపూర్ లో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

-ఈనెల 13-14 తేదీలలో

-ఏడు సంవత్సరాలుగా సంక్రాంతి సంబరాల పేరుతో పోటీలు..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మండలంలోని అంకాపూర్ గ్రామంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాల పేరుతో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లుగానే ఈ సంవత్సరం కూడా జనవరి 13 14 తేదీలలో జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు గ్రామ విడిసి అధ్యక్షులు కుంట గంగారెడ్డి, కార్యదర్శి జంగం మురళి, క్రీడల కన్వీనర్ కోకిల నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేందర్ లు శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీలో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతిగా, 10వేలు, రెండవ బహుమతి 5000, మూడవ బహుమతి 3000, నాలుగవ బహుమతిగా 2000వేలు ఇవ్వడం జరుగుతుందని వారు ప్రకటించారు. 20 సంవత్సరాలలోపు బాలికల విభాగం కబడ్డీ పోటీలలో సైతం ఇలాంటి నగదు బహుమతులే ఉంటాయని తెలిపారు. కబడ్డీ క్రీడాకారులు సొంత ఊరు క్రీడాకారులను మాత్రమే ఆడించాలని, ఇతర గ్రామ క్రీడాకారులను ఆడించరాదన్నారు. క్రీడాకారులకు భోజన సదుపాయం కల్పించబడుతుందని, ఎలాంటి ఎంట్రీ ఫీ ఉండదన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు 9912214013 లేదా 98481 58850 నంబర్లకు సంప్రదించాలన్నారు.



**కబడ్డీ క్రీడాకారునికి సన్మానం**

సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు నడుకుడ తుకారాం కుగ్రామ అభివ ృద్ధి కమిటీ, అంకాపూర్ కబడ్డీ క్రీడాకారులు ఆత్మీయంగా పలకరించి, గ్రామ ఉప సర్పంచ్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన నడుకుడ తుకారం ఎన్నో సంవత్సరాలుగా అంకాపూర్ గ్రామంలో కబడ్డీ ఆటను ప్రోత్సహిస్తూ యువ క్రీడాకారులను తయారు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను గుర్తిస్తూ అంకాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కుంట గంగారెడ్డి, కార్యదర్శి జంగం మురళి, సభ్యులు భాస్కర్ రెడ్డి, స్వరూప్ భాస్కర్, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు రాజేందర్, కోకిల నాగరాజు, మంగళరం శ్రీ హర్ష లు నడుకుడ తుకారంకు శాలువాతో సత్కరించారు.

# కోటి నాలుగు లక్షలు రూపాయలుతో ఎస్సీ హాస్టల్ అభివృద్ధి పనులు ప్రారంభం.....

ముఖ్యఅతిథిగా పత్తికొండ ఎమ్మెల్యే కే.శ్యాంబాబు..

అతిథిగా పాల్గొన్న ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్... గంజాయి. నాగముని...



**నందికొట్కూరు జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ ఎస్సి హాస్టల్ నందు డైనింగ్ హాలు బిల్డింగు ఓపెనింగ్ చేయడం జరిగినది. ముఖ్యఅతిథిగా పత్తికొండ శాసనసభ్యులు కె శ్యాంబాబు, మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ముఖ్యమంత్రి నారా.చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా. లోకేష్ బాబు ప్రత్యేక చొరవతో పదో తరగతి విద్యార్థులకు చదువుకొనుటకు అన్ని సౌకర్యాలు అందించాలని ఉద్దేశంతో అన్ని వసతులు కల్పించామని అన్నారు భవిష్యత్తులోవారికి అంది వచ్చే అవకాశాల గురించి వివరించారు. రానున్న పరీక్షల్లో 10వ తరగతిలో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు హాస్టల్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం అతిథిగా వచ్చిన ఏపీ ఈడబ్ల్యూడిసి రాష్ట్ర డైరెక్టర్ గంజాయి నాగముని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులు, ప్రజలు కోసం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఎంతో క ృషి చేస్తున్నారని అందులో భాగంగానే ఈరోజు కోటి నాలుగు లక్షల రూపాయలతో ఎస్సీ హాస్టల్ అభివ ృద్ధి పనులు మొదలు పెట్టామని భవిష్యత్తులో కూడా మరిన్ని అభివ ృద్ధి పనులు చేపడతామని విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు అలంకరించి సమాజానికి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి ఇంజనీర్,అజాజ్ భాష కాంట్రాక్టర్, నరేష్ సోషల్ వెలేూరే అధికారులు, వివిధ హోదాలో ఉన్న అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బండ్రుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఐలయ్య యాదవ్....










**హైదరాబాద్ జనవరి 2. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ మహిళా సహకార అభివ ృద్ధి సంస్థ చైర్మన్ బంటు శోభారాణి ప్రభాకర్ ను హైదరాబాదులోని ఆమె కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జక్కిలి ఐలయ్య యాదవ్, శ్రీకాంత్, గోపి లు మర్యాదపూర్వకంగా కలిసి, 2026 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ రంగాల ప్రతినిధులు ఆమెను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు....

# నరసింహ చారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పలువురు జర్నలిస్టులు....



**యాదగిరిగుట్ట జనవరి 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రానికి చెందిన టి ఆర్ 9 న్యూస్ మండల రిపోర్టర్, ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు కందూజు నరసింహ చారి డిసెంబర్ 23న గుండె నొప్పితో మరణించారు. శుక్రవారం నాడు ఆయన దశదినకర్మ యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాలులో నిర్వహించారు. ఈ దశదినకర్మకు టీ ఆర్ 9 జిల్లా ఇంచార్జి బైరి విశ్వనాథం గౌడ్, విజయ కాంత్రి పాత్రికేయులు సందెన శంకర్ లు హాజరై నర్సింహాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియా, పత్రిక రంగంలో చేసిన సేవలను, జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఆయన మరణం పత్రిక, మీడియా రంగానికి తీరని లోటు అని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు....

# మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా మధు ఏకగ్రీవ ఎన్నిక....



**ఆలేరు జనవరి 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా పాలేరు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా మండలంలోని శారాజిపేట గ్రామ సర్పంచ్ కంతి మధు శుక్రవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని సర్పంచ్లందరూ సమావేశమై ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా కంది గడ్డ తండా సర్పంచ్ బోరిలాల్ నాయక్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మందనపల్లి సర్పంచ్ సిరిమర్తి రేణుక నరసయ్య, సాయి గూడెం సర్పంచ్ గ్యార కవిత సంపత్, పటేల్ గూడెం సర్పంచ్ గ్యార కుమార స్వామి, గోల్కొండ సర్పంచ్ ఇందూరి యాదిరెడ్డి, మంతపురి సర్పంచ్ పసుల సతీష్ రెడ్డి, కొల్లూరు సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీ పాల్ రెడ్డి, బైరాం నగర్ సర్పంచ్ కంపరాజు వెంకటేశ్వరరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి సురేష్ గౌడ్, కందడి శేఖర్ రెడ్డి, ప్రశాంత్, కమలేష్, బండపల్లి మహేష్, కర్రె అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణం ముడి సరుకు అందించి, ఉద్యోగాల అవకాశాలు కల్పించాలి....

ర్యాంకు సిలికాన్ ఇండస్ట్రియల్ క్రషర్ యాజమాన్యానికి వినతిపత్రం....



**బొమ్మలరామారం జనవరి 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు, నిరుపేద కుటుంబాలకు చెందిన వారు నిర్మించుకుంటున్న గ ృహాలకు (20 ఎంఎం దస్టు, 40 ఎం ఎం) మెటీరియల్ ఉచితంగా అందించి, గ్రామంలోని ఉద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ పుర ప్రముఖుల ఆధ్వర్యంలో చేసిన తీర్మానాన్ని స్థానిక ర్యాంకు సిలికాన్ ఇండస్ట్రియల్ క్రషర్ యాజమాన్యానికి శుక్రవారం నాడు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు....

# విద్యార్థులను అభినందించిన : కురుపాటి గణేష్...!



**నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం పరిధిలోని చండూరు మండలం గుండ్రేపల్లి గ్రామంలో (ఎంపీపీఎస్) మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు- ఇందిరమ్మ గ ృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్,నూతన సంవత్సరం సందరరేగా, పురస్కరించుకొని విద్యార్థులకు బహుమతిగా బిస్కెట్స్ పంపిణీ చేయడం జరిగింది.. కురుపాటి గణేష్ మాట్లాడుతూ విద్యార్థులను చదువు, క్రమశిక్షణ చక్కగా, మరియు మీ యొక్క తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలని అన్నారు... ఆటల్లోనే కాకుండా చదువులో కూడా సత్తా చూపించాలని విద్యార్థులకు తెలిపారు..

# నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు చట్టాలను వెంటనే రద్దు చేయాలి




సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు డిమాండ్....

**భూధాన్ పోచంపల్లి జనవరి 2. (అఖండభూమి న్యూస్):** దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలను వెంటనే విరమించుకోవాలని సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష? అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో అడ్డదారిలో మోడీ ప్రభుత్వం ఆమోదింప చేసుకున్న లేబర్ కోడ్లను, విద్యుత్తు సవరణ బిల్లులను, జి రామ్ జి బిల్లును, న్యూక్లియర్ రియాక్టకు ప్రైవేటు వ్యక్తులకు అవకాశం కల్పించడం లాంటి చర్యలను వెంటనే విరమించుకోవాలని సూచించారు. నరేంద్ర మోడీ ఆమోదింప చేసుకున్న చట్టాల వలన దేశ ప్రజలకు తీవ్ర నష్టం కలుగబోతుందని జోష్యం చెప్పారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అధిక లాభాలు గ్రహించేలా నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివరి?ంచారు. లేబర్ కోడ్లతో కార్మికులు సమ్మె హక్కును కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదని అన్నారు. నేటి వరకు విద్యుత్ పంపిణీ వ్యవస్థ 99 శాతం ప్రభుత్వం ఆధీనంలో నడిచేదని, అలాంటి సంస్థను కార్పొరేటర్ సంస్థలకు కారు చౌకగా అప్పజెప్పేందుకు విద్యుత్ సవర? చట్టాన్ని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆరోపించారు. ఈ చట్టాల వల్ల క్రాస్ సబ్సిడీ ఎగిరిపోతుందని చెప్పారు. రైతులు, పేదలు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కోల్పోతారని అన్నారు. సబ్సిడీపై విద్యుత్ పొందుతున్న విద్యాసంస్థలు, హాస్పటల్లు ఈ సౌకర్యాన్ని పొందకుండా చేసేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని తెలిపారు. నూతన చట్టం ద్వారా విద్యుత్ లైన్లను ప్రైవేటు కంపెనీలకు వాడుకునే అవకాశాన్ని మోడీ ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. ఆదాని, అంబానీ, గోద్రెజ్, సుజన్ వంటి విద్యుత్ ఉత్పత్తి సంస్థలు ఎప్పటినుండో పంపిణీ వ్యవస్థను తమకు ఇవ్వాలని ఒత్తిడి తేవడంతోనే మోడీ ప్రభుత్వం ఈ నిర?యం తీసుకుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం కూడా మూడో డిస్కం ఏర్పాటును రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించడాన్ని సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తుందని అన్నారు. లాభాలు వచ్చే వాటిని ప్రైవేట్ కంపెనీలకు అప్పగించి, నష్టాలు వచ్చే వాటిని ప్రభుత్వ ఆధీనంలో ఉంచుకొని క్రమంగా ప్రజలకు సేవలను తగ్గించే కుట్ర లో భాగమే ఈ విధానాలు అని వివరించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని మార్చి, జి రాంజీ చట్టం తేవడం ఉపాధి నుండి గ్రామీణ ప్రజలను దూరం చేయడమేనని ఆరోపించారు. ఈ జి రాంజీ చట్టం ప్రకారం రాష్ట్రాలకు పెనుబారంగా మారబోతుందని జోష్యం చెప్పారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో ఉన్న రాష్ట్రాలు 40 శాతం మిత్రులను ఖర్చు చేయకపోతే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 60% నిధులను ఆపేస్తుందని అన్నారు. ఈ చట్టం ద్వారా దేశంలోనే ఎక్కువ పని దినాలు వాడుకున్న మన రాష్ట్రం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ భూస్వాములకు, పట్టణాల్లోని కార్పొరేట్ల సంస్థలకు కార్చౌకగా కూలీలు దొరికేలా నరేంద్ర మోడీ ప్రభుత్వం రూపొందించిన చట్టం ఉందని చెప్పారు. దళితులు, గిరిజనులు ఎక్కువ శాతం నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం ద్వారా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బీమా చట్టంలో మార్పులు తెచ్చి విదేశీ సంస్థలకు ఇన్సూరెన్స్ రంగంలో 100% పెట్టుబడును పెట్టే అవకాశాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం కల్పిస్తుందని ఆరోపించారు. శాంతి పేరుతో తీసుకున్న న్యూక్లియర్ లయబులిటీ బిల్లు విదేశీ సంస్థలు కంపెనీలు స్థాపించే అవకాశాన్ని కల్పిస్తుందని అన్నారు. ప్రమాదాలు జరిగితే కంపెనీల బాధ్యత కాదని ఆ చట్టంలో పేర్కొనడం దేశానికే ప్రమాదకరమని హెచ్చరించారు. పర్యావరణం దెబ్బతిన్న, మనుషులు చచ్చిన సరేగాని కార్పొరేట్ల లాభాలే ముఖ్యమైనట్లు మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పోరాటల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, మండల నాయకులు నెల్లికంటి జంగయ్య, కోట అశోక్, సామ జంగారెడ్డి, కట్కూరి బిక్షపతి, బోయపల్లి పుష్పలత, తదితరులు పాల్గొన్నారు....

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి




కోలాహలంగా జిల్లా స్థాయి ఆటల పోటీలు

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు క ృష? జనవరి 2. (అఖండభూమి న్యూస్):** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని రేపల్లె నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ అనగాని శివ ప్రసాద్ అన్నారు స్థానిక చెరుకుపల్లి మండల కేంద్రంలోని గూడవల్లి వనజ చంద్ర పబ్లిక్ హైస్కూల్ నందు గత రెండు రోజులుగా భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖా మై భారత్ గుంటూరు మరియు మత్తి శివ శంకరరావు ట్రస్ట్ ల సంయుక్త ఆధ్వర్యం లో యువతకు జిల్లా స్థాయి క్రీడల పోటీలు వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్ 200 మీటర్లు, 100 మీటర్లు, షాట్ ఫుట్ ఈవెంట్లలో జరిగాయి. ఈ పోటీలను రేపల్లె మార్కెటింగ్ యార్డ్ వైస్ చైర్మన్ గోగినేని వసుధ



మరియు రేపల్లె నియోజక వర్గ జన సేన పీఓసీ మత్తి భాస్కరరావు ప్రారంభించగా, రేపల్లె నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ అనగాని శివ ప్రసాద్ ముగింపు కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ యువతకు చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమని పేర్కొన్నారు అనేక మంది యువత కేవలం చదువు మాత్రమే ప్రాధాన్యత ఇస్తారని విద్యతోపాటు క్రీడలకు కూడా రాణించినట్లయితే శారీరికంగా మానసికంగా ఏ సమస్యనైనా ఎదుర్కొనే శక్తి కలుగుతుందన్నారు. జనసేన నియోజక వర్గ పిఓసీ మత్తి భాస్కరరావు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సాధారణమని, ఓటమి-గెలుపుకు నాంది అని తెలిపారు. గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మై భారత్ కేంద్ర, గుంటూరు ను ఆయన అభినందించారు. జిల్లా లో పలు ప్రాంతాల నుండి క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వాలీబాల్, కబాడీ పోటీలు హెూరాహెూరీగా జరిగాయి. ప్రథమ ద్వితీయ స్థానాలలో వరుసగా వాలీ బాల్ అంశం లో రాకీ బాయ్స్ కనగాల నుంచి, పొన్నపల్లి కింగ్స్ యూత్, పొన్నపల్లి నుంచి,కబడ్డీ లో ఇంటూరు టీం, బాపట్ల టీం, వ్యక్తిగత అంశాల్లో షటిల్ బాడ్మింటన్ లో వై రామాంజనేయులు, మునీర్ భాషా నిలువగా, షార్ట్ పుట్ లో ఎల్ కిరణ్ కుమార్, వి వి ఎల్ మణికంఠ, 200 మీటర్ల పాండే లో టీ మనైకంఠ షో, డి రాకేష్, 100 మీటర్ల పందెం లో ఏస్ కి పీర్ బాజీ, కే గణేష్ రెడ్డి నిలిచారు. విజేతలకు షీల్డ్స్, ప్రశంసా పత్రాలు మరియు మెడల్స్ అందజేయడం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో డా.కొడాలి రామ్ మోహనరావు, వనజ చంద్ర పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ ఏం శ్వేత, తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి పీ వి చింతారావు, తెలుగు దేశం నాయకులు జీ వి సుబ్బారావు, పి క ృష?మూర్తి, వై రామ్ కిరణ్, అడ్వకేట్ యార్లగడ్డ ధర్మ తేజ, మండే ప్రసాద్ గాదె శివ మత్తి యానాది రావు మరియు జిల్లా లో వేరు వేరు ప్రాంతాలనుండి యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలు చూసేందుకు చుట్టుపక్కల ఇతర ప్రాంతాలుంచి పెద్ద ఎత్తున యువకులు తరలి వచ్చారు

# ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చెరుకుపల్లి లో యాన్యువల్ స్పోర్ట్స్ మీట్





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు క ృష? జనవరి 2. (అఖండభూమి న్యూస్):** బాపట్ల జిల్లా చెరుకుపల్లి గ్రామంలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ను ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమాన్ని మేనేజింగ్ డైరెక్టర్ పైనం సాయి రంగారెడ్డి ఐడీపీఎస్ ఏపీ అండ్ తెలంగాణ హెడ్ సిహెచ్ రామరాజు ఐడీపీఎస్ చెరుపల్లి ప్రిన్సిపల్ మణి వర్మ నాన్ అకాడమిక్ డైరెక్టర్ వి. సుధా మాధవి, ఐడీపీఎస్ నేషనల్ డిఫెన్స్ అకాడమీ ప్రిన్సిపల్ రవి ప్రకాష్ కలిసి లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ పైనం సాయి రంగారెడ్డి మాట్లాడుతూ ఇటువంటి క్రీడా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాలు, క్రీడా స్ఫూర్తి మరియు జాతీయ సేవాభావం పెంపొందుతాయని అన్నారు. ఇవే విలువలు విద్యార్థులను భవిష్యత్తులో బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు. ఏపీ అండ్ తెలంగాణ హెడ్ సిహెచ్ రామరాజు మాట్లాడుతూ, క్రీడల ద్వారా విద్యార్థుల్లో అంకితభావం, క్రమశిక్షణ, దేశ సేవ పట్ల అవగాహన బలపడుతుందని తెలిపారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందన్నారు స్పోర్ట్స్ మీట్ జాతీయ జెండా ఆవిష్కరణతో ప్రారంభించారు విద్యార్థులచే శాసనబద్ధమైన మార్చ్ పాస్ట్ నిర్వహించారుఈ సందర్భంగా విద్యార్థులు క్రమశిక్షణతో తమ నైపుణ్యాలను ప్రదర్శించారుతదుపరి పరుగు పందాలు వాలీబాల్ క్రికెట్ వంటి వివిధ క్రీడా పోటీలు నిర్వహించగా విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలైన విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థిని, తల్లిదండ్రులను ఉపాధ్యాయులు ప్రోత్సహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మణి వర్మ మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు ఈ స్పోర్ట్స్ మీట్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## పసుపు పొడిని ఇలా స్టోర్ చేయండి..
# మస్త్ రోజులు నిల్వ ఉంటది..!



వంటగదిలో మనం ప్రతిరోజూ ఉపయోగించే ముఖ్యమైన మసాలా దినుసుల్లో పసుపు పొడి ఒకటి. పసుపు రుచి, రంగుతో పాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. అయితే పసుపు పొడిని ఎక్కువ రోజులు సురక్షితంగా నిల్వ చేయడం కొంచెం కష్టమైన పని. ఎందుకంటే సరిగ్గా నిల్వ చేయకపోతే దానిలో చిన్న పురుగులు, దోమలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే పసుపు పొడిని తేమ లేని శుభ్రమైన పరిస్థితుల్లో నిల్వ చేయడం చాలా ముఖ్యం. పసుపు కేవలం వంటకాలకే పరిమితం కాదు. ఇది అనేక ఆరోగ్య లక్షణాలను కలిగి ఉంది. భారతీయ సంప్రదాయంలో పసుపు పవిత్రతకు చిహ్నంగా భావించబడుతుంది. ఇందులో ఉండే కర్క్యూమిన్ అనే సహజ పదార్థం శరీరానికి శక్తిని ఇస్తుంది.. దెబ్బలు, వాపులను తగ్గిస్తుంది. పసుపులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు శరీరాన్ని టాక్సిన్ ల నుండి కాపాడతాయి. ఈ ప్రయోజనాలను పూర్తిగా పొందాలంటే పసుపు పొడిని సరిగ్గా నిల్వ చేయడం తప్పనిసరి. పసుపు పొడిని సురక్షితంగా నిల్వ చేసే మార్గాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. గాలి చొరబడని సీసాలు లేదా డబ్బాలు.. పసుపు పొడిని గాలి చొరబడని సీసాలు లేదా డబ్బాలలో ఉంచాలి. ముఖ్యంగా గాజు సీసాలు ఉత్తమమైనవి. తేమ లేని ప్రదేశం.. పసుపు పొడి ఉంచే ప్రదేశం పూర్తిగా తేమ లేకుండా.. చలికాలంలో తడి పడే చోటు కాకుండా ఉండాలి. పొడి స్పూన్ వాడకం.. పసుపు పొడిని తీసేందుకు తడి లేని స్పూన్ ఉపయోగించాలి. తడి స్పూన్ వాడితే తేమ చేరి పురుగులు వచ్చే అవకాశం ఉంటుంది. చిన్న భాగాలుగా నిల్వ.. ఒకేసారి ఎక్కువ పసుపు పొడిని ఒకే డబ్బాలో ఉంచకుండా చిన్న చిన్న భాగాలుగా విడదీసి వాడటానికి వేర్వేరు డబ్బాలలో నిల్వ చేయడం మంచిది. కొత్తగా తీసిన పసుపు కొమ్ముల్లో మట్టితో కలిసిన చెదలు ఎక్కువగా ఉంటాయి. అందుకే వాటిని కొన్న వెంటనే శుభ్రంగా కడగాలి. ముందుగా ఒక బౌల్ నిండా నీటిలో వేసి బాగా కదిలిస్తూ చక్కగా కడగాలి మట్టి పూర్తిగా తొలగేలా చూడాలి. అనంతరం ఆ పసుపు తడి లేకుండా ఉండేలా స్పాంజ్ గానీ.. శుభ్రమైన కాటన్ గానీ ఉపయోగించి తుడవాలి. తడి పూర్తిగా పోయేంత వరకు వర్షంలో లేదా తేమ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఉంచకూడదు. పసుపు పూర్తిగా ఆరిన తర్వాత వాటిని కాగితం టవల్ తో చుట్టాలి. తర్వాత గాలి చొరబడని ఏర్ టైట్ డబ్బాలో వేసి ఫ్రిజ్ లోని కూరగాయల విభాగంలో నిల్వ చేయాలి. అవసరమైతే ఆ తరువాత వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి జిప్ లాక్ కవర్ లో పెట్టి ఫ్రీజర్ లో కూడా భద్రపరచవచ్చు. ఇలా చేస్తే పసుపు ఎక్కువ రోజులు నాణ్యతతో ఉండే అవకాశం ఉంటుంది. పసుపు పొడి లాంటి మసాలా పదార్థాలను ఎప్పటికీ నేరుగా ఎండ తగిలే ప్రదేశాల్లో ఉంచకూడదు. ఎక్కువ వెలుతురు లేదా వేడి ఉన్న ప్రదేశాల్లో ఉంచితే పసుపు తన అసలైన లక్షణాలను కోల్పోతుంది. రంగు మారిపోవచ్చు, దుర్వాసన రావచ్చు. అందుకే పసుపు పొడిని చల్లగా నీడ ఉన్న ప్రదేశంలో ఉంచడం ఉత్తమం. ఈ సూచనలు పాటిస్తే మీరు ఇంట్లో ఉన్న పసుపు పొడిని.. అలాగే తాజా పసుపును నాణ్యత కోల్పోకుండా ఎక్కువ రోజుల పాటు తాజాగా ఉంచుకోవచ్చు. ఆరోగ్య ప్రయోజనాలు పొందడానికి ఇలా నిల్వ చేయడమే ఉత్తమమైన మార్గం.

## డయాబెటిస్‌తో బాధపడుతున్నారా..
# ఈ 6 పానీయాలను అస్సలు తాగకండి..



ఈ మధ్య కాలంలో చాలా మంది డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. చిన్న పిల్లలు మొదలుకుని పెద్దల వరకు అందరూ ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అయితే, ఈ సమస్య ఉన్నవారు కొన్ని పానీయాలను తీసుకోవడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో జీవనశైలి మారిపోవడం వల్ల చాలా మంది ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. అందులో ముఖ్యమైనది డయాబెటిస్. చిన్న పిల్లలు మొదలుకుని పెద్దల వరకు చాలా మంది ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. మధుమేహం ఒకసారి వస్తే, అది శరీరాన్ని నెమ్మదిగా ప్రభావితం చేస్తుంది. కాబట్టి, ఇలాంటి వారు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. అంతేకాకుండా, కొన్ని పానీయాలు నివారించాలి. ఎందుకంటే ఇవి ఆరోగ్యంగా కనిపించవచ్చు కానీ డయాబెటిస్ ఉన్నవారికి ప్రమాదకరం. కాబట్టి, ఈ 6 పానీయాలను అస్సులు తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**తీపిగా ఉన్న టీ :** రోజూ తాగే టీలో ఎక్కువ చక్కెర కలిపితే అది మధుమేహ ప్రమాదాన్ని పెంచుతుంది. పైగా టీలో ఉండే కెఫిన్ కూడా రక్తంలో చక్కెర స్థాయిని పెంచే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, హెర్బల్ టీను మాత్రమే తాగడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

**ఆల్కహాల్ :**మధుమేహం ఉన్నవారు కొన్నిసార్లు మద్యం అప్పుడప్పుడు తాగితే ఏం అవుతుందులే అని అనుకుంటారు. కానీ మద్యంలో చక్కెరలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. తరచుగా తాగితే కాలేయం బలహీనమవుతుంది. ఇది రక్తంలో చక్కెర నియంత్రణను దెబ్బతీసి డయాబెటిస్ రిస్కను పెంచుతుంది. కాబట్టి, ఆల్కహాల్ పూర్తిగా మానేయడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

**ఎనర్జీ డ్రింక్స్ :** ఎనర్జీ డ్రింక్స్ లో చక్కెర ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, మధుమేహం ఉన్నవారు వీటిని తీసుకోవడం మంచిది కాదు. సహజ శక్తి కావాలంటే మంచి ఆహారం తీసుకోవడం ఉత్తమం.

**సోడాజి :** డయాబెటిస్ ఉన్న వారికి సోడా ప్రమాదకరం. ఎందుకంటే ఇందులో చక్కెర ఎక్కువగా ఉండేలా తయారు చేస్తారు. రోజూ సోడా తాగితే డయాబెటిస్ పెరిగే ప్రమాదం రెట్టింపు అవుతుంది. దానికంటే కొబ్బరినీరు, తాజా నిమ్మరసం తాగడం మంచిది.

**తీపిగా ఉన్న కాఫీ :** విప్డ్ క్రీమ్, స్వీట్ సిరప్ వేసిన కాఫీలు బయట స్టోర్లలో అందుబాటులో ఉంటున్నాయి. ఇవి రుచిగా ఉంటాయి కానీ ఎక్కువగా తాగితే మధుమేహం, మెటబాలిక్ సిండ్రోమ్ వంటి సమస్యలు వస్తాయి. మంచి అలవాటు కోసం, తక్కువ చక్కెర కాఫీని తీసుకోండి.

**పండ్ల రసాలు :** తాజా పండ్ల రసాలు ఆరోగ్యంగా అనిపించవచ్చు కానీ.. వీటిలో ఫైబర్ తక్కువగా, చక్కెర ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను వేగంగా పెంచుతుంది. కాబట్టి పండ్ల రసం కంటే నేరుగా తినడం మంచిది. డయాబెటిస్ ఉన్నవారు ఏదైనా తాగే ముందు ఆలోచించాలి. ఆరోగ్యంగా అనిపించిన, తీపిగా ఉండే పదార్థాలను జాగ్రత్తగా తీసుకోవాలి. సరైన జీవనశైలి, సరైన ఆహారం మధుమేహాన్ని పూర్తిగా నియంత్రించవచ్చు.

# తెలుగుదేశం పార్టీ ఉత్తమ కార్యకర్తగా నిజాంపట్నం నాగరాజు



బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు క ృష?**జనవరి 2. (అఖండభూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ ఉత్తమ కార్యకర్తగాపిట్టలవాని పాలెం మండలం అల్లూరు గ్రామానికి చెందిన నిజాంపట్నం నాగరాజు బాపట్ల వ్యవసాయమార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ నుండి ప్రశంస పత్రం అందుకున్నారు ఈ సందర్భంగా నిజాంపట్నం నాగరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం చివరి శ్వాస ఆగిపోయే వరకు పార్టీ అభివ ృద్ధికి నిరంతరం క ృషి చేస్తానని తెలిపారు




# మెగా విక్టరీ మాస్ సాంగ్.. ఎలా ఉందంటే..

సినిమాలోని స్పెషల్ పార్టీ నెంబర్ 'మెగా విక్టరీ మాస్' సాంగ్ లిరికల్ వీడియోను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. పేరుకు తగ్గట్టే ఇది పక్కా మాస్ సెలబ్రేషన్ సాంగ్ లా అనిపిస్తోంది.

సంక్రాంతి బరిలో దిగుతున్న 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా నుంచి మ్యూజికల్ ప్రమోషన్స్ జోరు పెరిగాయి. ఇప్పటికే రిలీజైన 'మీసాల పిల్ల', 'శశిరేఖ' పాటలు క్లాస్, మెలోడీ ప్రియులను ఆకట్టుకోగా, ఇప్పుడు మాస్ ఆడియెన్స్ కోసం అసలైన ట్రీట్ వచ్చేసింది. సినిమాలోని స్పెషల్ పార్టీ నెంబర్ 'మెగా విక్టరీ మాస్' సాంగ్ లిరికల్ వీడియోను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. పేరుకు తగ్గట్టే ఇది పక్కా మాస్ సెలబ్రేషన్ సాంగ్ లా అనిపిస్తోంది. %ూశ్రీంశీ =ఋ౦% - దళపతి సినిమాకు ఆ రికార్డ్సులో చోటు! ఈ పాటలో ఉన్న అసలైన హైలెట్ మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్ ఒకే ఫ్రేమ్ లో కనిపించడం. చాలా కాలం తర్వాత వీరిద్దరూ కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడమే కాకుండా, హుషారుగా స్టెప్పులేయడం ఫ్యాన్స్ కు కనుల పండుగగా ఉంది. చిరు డెనిమ్ జాకెట్ లో స్టైలిష్ గా కనిపిస్తుంటే, వెంకీ రెడ్ షర్ట్ లో అంతే ఎనర్జిటిక్ గా కనిపించారు. వీరిద్దరి బాండింగ్, ఒకరినొకరు టీజ్ చేసుకుంటూ వేసిన స్టెప్పులు వీడియోకి హైలైట్ గా నిలిచాయి. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో తన మార్క్ మాస్ బీట్స్ తో ఈ పాటను కంపోజ్ చేశారు. డప్పు సౌండ్స్, ఎలక్ట్రానిక్ మిక్స్ తో సాగిన ఈ ట్యూన్ వినగానే కాలు కదిపేలా ఉంది. సింగర్స్ నకాష్ అజీజ్, విశాల్ దద్లానీ తమ గొంతుతో పాటకు కావాల్సిన హై పిచ్ ఎనర్జీని అందించారు. కాసర్ల శ్యామ్ రాసిన లిరిక్స్ లో "అన్నా నువ్వు నెక్స్ట్ లెవెల్.. తమ్మి నువ్వు బెస్ట్ లెవెల్" అంటూ సాగే లైన్స్ ఇద్దరి స్టార్ డమ్ ని బ్యాలెన్స్ చేస్తూ క్యాచీగా ఉన్నాయి. హీరో మోహన్ లాల్ కి మాతృవియోగం.. అసలే కలిసిరాని 2025! ఇక కొరియోగ్రఫీ విషయానికి వస్తే, విజయ్ పోలకి కంపోజ్ చేసిన స్టెప్పులు మరీ క్లిష్టంగా లేకుండా, థియేటర్లో ఫ్యాన్స్ కూడా లేచి డ్యాన్స్ చేసేలా సింపుల్ గా డిజైన్ చేశారు. చిరులోని గ్రేస్, వెంకీలోని జోవియల్ నేచర్ ని వాడుకుంటూ మాస్ స్టెప్పులు వేయించారు. వెనుక డ్యాన్సర్లు, కలర్ ఫుల్ సెట్, లైటింగ్ అంతా కలిసి వీడియోకి ఒక గ్రాండ్ లుక్ ని తీసుకొచ్చాయి. మొత్తంగా చూస్తే ఇది కథలో వచ్చే ఒక సందర్భానుసారమైన పాటలా, అలాగే ఆడియెన్స్ ని ఎంటర్టైన్ చేయడానికి ప్రత్యేకంగా డిజైన్ చేసిన ప్రమోషనల్ సాంగ్ లా కనిపిస్తోంది. అనిల్ రావిపూడి మార్క్ ఎంటర్టైన్మెంట్ ఈ పాటలో స్పష్టంగా కనిపిస్తోంది. ఫ్యామిలీ ఆడియెన్స్, మాస్ ఫ్యాన్స్ ఇద్దరినీ దృష్టిలో పెట్టుకుని ఈ పాటను ప్లాన్ చేసినట్లు అర్థమవుతోంది. ఆ సినిమా ఫ్లాప్ అని అప్పుడే అర్థమైంది సంక్రాంతి రేసులో వినోదమే ప్రధాన ఆయుధంగా వస్తున్న ఈ సినిమా జనవరి 12న థియేటర్లలోకి రానుంది. పాటలతో బజ్ క్రియేట్ చేయడంలో సక్సెస్ అయిన చిత్ర యూనిట్, థియేటర్లో ఎలాంటి మ్యాజిక్ చేస్తారో చూడాలి. ప్రస్తుతానికి అయితే ఈ 'మెగా విక్టరీ మాస్' పాట సోషల్ మీడియాలో రీల్స్ కి మంచి స్టఫ్ అయ్యేలా ఉంది.

# దళపతి సినిమాకు ఆ రికార్డ్సులో చోటు!



దళపతి విజయ్‌కి దక్షిణాదితో పాటు ఇతర దేశాల్లో ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆయన నటించిన సినిమాలు సాధించిన వసూళ్లే ఇందుకు నిదర్శనం. యావరేజ్ అనుకున్న సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద కోట్లు కొల్లగొట్టిన రికార్డ్ విజయ్‌ది. అలాంటి విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించిన నేపథ్యంలో సినిమాలకు గుడ్‌బై చెబుతున్నాడు. ఈ క్రమంలో ఆయన నటిస్తున్న చివరి మూవీ %-%జన నాయగన్%-%. హెచ్. వినోద్ డైరెక్ట్ చేసిన ఈ సినిమా సంక్రాంతి సందర్భంగా భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. %ూశ్రీంశీ =ఋ౦% - హీరో మోహన్ లాల్ కి మాతృవియోగం.. అసలే కలిసిరాని 2025! జనవరి 9నే తమిళంతో పాటు తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో రిలీజ్ కాబోతోంది. ఈ నేపథ్యంలోనే ప్రమోషన్స్‌కు టీమ్ శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మలేసియాలోని కౌలాలంపూర్‌లో గ్రాంగ్‌గా ఆడియో రిలీజ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. డిసెంబర్ 27న భారీ స్థాయిలో జరిగిన ఈ ఈవెంట్‌లో విజయ్ అభిమానులు భారీ స్థాయిలో పాల్గొని విజయవంతం చేశారు. ఇండియా నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా భారీ స్థాయిలో విచ్చేసి ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఆ సినిమా ఫ్లాప్ అని అప్పుడే అర్థమైంది కౌలాలంపూర్‌లోని బుకిత్ జలీల్ స్టేడియంలో జరిగిన ఈవెంట్ మలేసియా బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానాన్ని సొంతం చేసుకుని సరికొత్త రికార్డుని క్రియేట్ చేసింది. %-%జన నాయగన్%-% ఆడియో లాంచ్ ఈవెంట్‌లో దాదాపు 85 వేల మంది అభిమానులు, సినీ లవర్స్ పాల్గొనడంతో ఈ ఈవెంట్ మలేసియా బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానాన్ని సొంతం చేసుకుని విజయ్ సినిమాల్లో సరికొత్త రికార్డుని నెలకొల్పింది. ఈ స్థాయిలో అభిమానులు, సెలబ్రిటీస్ పాల్గొన్న ఏకైక స్టార్ ఈవెంట్ గా %-%జన నాయగన్%-% ఆడియో లాంచ్‌ని గుర్తించిన మలేసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రత్యేకంగా గుర్తించడం విశేషమని కోలీవుడ్ ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. %ూశ్రీంశీ =ఋ౦% - 'అనిల్ రావిపూడి లోకల్'.. చదువుకున్న కాలేజ్ లోనే బాస్ సాంగ్ లాంచ్ విజయ్ నటుడిగా 30 ఏళ్ల ప్రస్థానానికి ముగింపు పలుకుతున్న నేపథ్యంలో %-%జన నాయగన్%-% ఆడియో లాంచ్ ఫంక్షన్‌పై అందరి దృష్టి పడింది. తమ ఆరాధ్య హీరో చివరి సినిమా, ఈ మూవీతో సినిమాలకు గుడ్‌బై చెప్పబోతుండటంతో అభిమానులు ఈ ఆడియో ఫంక్షన్‌ని ప్రత్యేకంగా తీసుకుని ఈ ఈవెంట్ కోసం ప్రపంచ నలుమూలల నుంచి ఫ్లైట్‌లలో కౌలాలంపూర్ చేరుకుని ఈ కార్యక్రమంలో పాల్గొని విజయ్‌పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఆలస్యంతో మల్టీస్టారర్‌పై రూ.100 కోట్ల భారం..! ఇప్పటికే ఓటీటీ స్ట్రీమింగ్ రైట్స్‌తో పాటు థియేట్రికల్ బిజినెస్ పరంగానూ రికార్డులు సృష్టిస్తున్న ఈ మూవీ హీరో రెమ్యునరేషన్ పరంగానూ సరికొత్త చర్చకు తెరలేపింది. ఇది విజయ్ నటిస్తున్న చివరి సినిమా కావడంతో ఈ మూవీ కోసం విజయ్ రూ.275 కోట్ల పారితోషికాన్ని తీసుకున్నాడని కోలీవుడ్ వర్గాల్లో వినిపిస్తోంది. ఇదే నిమైతే ఈ స్థాయిలో పారితోషికం అందుకున్న తొలి ఇండియన్ యాక్టర్‌గా విజయ్ రికార్డు సృష్టించడం ఖాయమని తెలుస్తోంది. పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించిన ఈ మూవీలో %-%ప్రేమలు%-% ఫేమ్ మమితా బైజు కీలక పాత్రలో నటిస్తోంది.

# 'అనిల్ రావిపూడి లోకల్'.. చదువుకున్న కాలేజ్ లోనే బాస్ సాంగ్ లాంచ్



అనిల్ రావిపూడి తను చదువుకున్న కాలేజ్ లోనే మన శంకర వరప్రసాద్ గారు సినిమాలోని మెగా విక్టరీ మాస్ సాంగ్ ను లాంచ్ చేశారు. ఇక అనిల్ స్టేజ్ ఎక్కగానే విజ్ఞాన్ యూనివర్సిటీ దద్దరిల్లిపోయింది.. "అనిల్ రావిపూడి లోకల్" అంటూ ఆయన మైక్ అందుకోగానే స్టూడెంట్స్ చేసిన గోల మామూలుగా లేదు. ఒకప్పుడు ఇదే క్లాస్ రూమ్స్ లో వెనుక బెంచ్ లో కూర్చుని, క్లాసులు బంక్ కొట్టి సినిమాలు చూసిన రోజులను అనిల్ గుర్తు చేసుకున్నారు. ఇంజనీరింగ్ చదివే రోజుల్లో తన తండ్రి చేత తిట్లు తిన్న విషయాన్ని, ఇక్కడ నుంచే ఇంజనీరింగ్ పాస్ అయ్యి ఇండస్ట్రీకి వెళ్లిన జర్నీని చాలా సరదాగా, ఎమోషనల్ గా స్టూడెంట్స్ తో పంచుకున్నారు. స్టేజ్ మీద అనిల్ కాస్త ఎమోషనల్ అయ్యారు. తన లైఫ్ టర్న్ అవ్వడానికి కారణం 'విజ్ఞాన్ మహోత్సవ్' అని చెప్పారు. ఆ ఈవెంట్ లో పాల్గొని షీల్డ్ గెలుచుకోవడం తనలో కాన్ఫిడెన్స్ నింపిందని, ఆరోజే తన టాలెంట్ ఏంటో తనకు అర్థమైందని అన్నారు. చదువుతో పాటు మనలో ఉన్న టాలెంట్ ని నమ్ముకుంటే, లైఫ్ లో ఏదైనా సాధించవచ్చని స్టూడెంట్స్ కి గట్టి మోటివేషన్ ఇచ్చారు. దళపతి సినిమాకు ఆ రికార్డ్సులో చోటు! "చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్ గారి సినిమాలు చూస్తూ పెరిగాను.. వాళ్ళని డైరెక్ట్ చేయడం నా డ్రీమ్" అంటూ అనిల్ తన మనసులో మాట చెప్పారు. ఇప్పటికే వెంకీ, బాలయ్యలతో సినిమాలు చేశానని, ఇప్పుడు మెగాస్టార్ ని డైరెక్ట్ చేయడం తన కెరీర్ లోనే బెస్ట్ ఆపర్చునిటీ అని మురిసిపోయారు. ఇక మెగాస్టార్ గురించి చెబుతూ ఫ్యాన్స్ కు ఫుల్ కిక్ ఇచ్చారు. "ఈ సినిమా కోసం బాస్ చాలా బరువు తగ్గారు.. ఫుడ్ విషయంలో, హెల్త్ విషయంలో చాలా డిసిప్లిన్ గా ఉంటూ స్లిమ్ గా, హ్యాండ్సమ్ గా తయారయ్యారు" అని కితాబిచ్చారు. హీరో మోహన్ లాల్ కి మాతృవియోగం.. అసలే కలిసిరాని 2025! జనవరి 12న థియేటర్లలో కొత్త చిరంజీవిని చూసి పండగ చేసుకుంటారని, ఆయన పెర్ఫార్మెన్స్, ఎనర్జీ చూసి మీరు సర్ప్రైజ్ అవుతారని గట్టిగా చెప్పారు. అలాగే విక్టరీ వెంకటేష్ గారు స్పెషల్ క్యామియో చేశారని అంటూ.. "ఇద్దరు స్టార్స్ చేసిన అల్లరి, ఆ డ్యాన్స్.. థియేటర్లో ఎప్పటికీ గుర్తుండిపోతుంది.. మీరందరూ ఈలలు వేయడం ఖాయం" అని అన్నారు. చివరగా అనిల్ తనలోని స్పోర్ట్స్ మ్యాన్ షిప్ ని చాటుకున్నారు. తన సినిమాతో పాటు ప్రభాస్ 'రాజాసాబ్', రవితేజ సినిమాలు కూడా చూసి సంక్రాంతిని 'మూవీ ఫెస్టివల్' లా జరుపుకోవాలని కోరారు. ఇక "హీరోగా చేస్తారా?" అని యాంకర్ అడిగితే.. "మనం సక్సెస్ ట్రాక్ లో ఉన్నప్పుడు బావుంటుంది.. పొరపాటున అటు వెళ్లి తేడా కొడితే 'ఫట్' అంటారు.. మనకు డైరెక్షనే కరెక్ట్" అంటూ తనదైన స్టైల్ లో నవ్వించేశారు.



# సంక్రాంతి రేస్.. గ్లామర్ వేవ్‌తో ఆ ముగ్గురే టాప్!

సంక్రాంతి సమరంలో ముందుగా థియేటర్లలోకి వస్తున్న మూవీ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ కామెడీ హారర్ యాక్షన్ థ్రిల్లర్ %-%ది రాజాసాబ్

ప్రతి సంక్రాంతికి తెలుగు సినిమాలు భారీ స్థాయిలో పోటీపడుతుండటం అందరికి తెలిసిందే. ఈ సీజన్‌లో సినిమాలు రిలీజ్ చేయాలని, భారీ క్రౌడ్‌ని క్యాష్ చేసుకుని బాక్సాఫీస్ వద్ద కలెక్షన్‌లు కొల్లగొట్టాలని స్టార్ హీరోల నుంచి స్టార్ డైరెక్టర్ల వరకు ఎదురు చూస్తుంటారు. సంక్రాంతి బరిలో తమ సినిమాలతో నిలుస్తుంటారు. అదే తరహాలో 2026 సంక్రాంతికి పలు క్రేజీ సినిమాలు బాక్సాఫీస్ వద్ద పోటీపడుతున్నాయి. పాన్ ఇండియా సినిమాలతో పాటు మినిమమ్ బడ్జెట్ చిత్రాల వరకు విడుదలవుతున్నాయి. దళపతి సినిమాకు ఆ రికార్డ్సులో చోటు! ఈ సినిమాలతో స్టార్ హీరోలు, డైరెక్టర్లే కాకుండా స్టార్ హీరోయిన్‌లు కూడా తమ సినిమాలతో బరిలోకి దిగుతూ ఈ సంక్రాంతికి గ్లామర్‌ని యాడ్ చేస్తున్నారు. నయనతార నుంచి కేథరిన్ వరకు ఈ సంక్రాంతికి పోటీపడుతున్నారు. ఈ పోటీలో ముగ్గురు క్రేజీ భామలు మాత్రం పై చేయి సాధిస్తున్నట్టుగా తెలుస్తోంది. సంక్రాంతి సమరంలో ముందుగా థియేటర్లలోకి వస్తున్న మూవీ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ కామెడీ హారర్ యాక్షన్ థ్రిల్లర్ %-%ది రాజాసాబ్%-%. జనవరి 9నే ఐదు భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో రిలీజ్ అవుతోంది. %ూశ్రీంశీ =ఋ౦% - హీరో మోహన్ లాల్ కి మాతృవియోగం.. అసలే కలిసిరాని 2025! ఇందులో ముగ్గురు క్రేజీ భామలు మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. మారుతి డైరెక్ట్ చేసిన ఈ మూవీ బిజినెస్ పరంగా మంచి క్రేజ్‌ని సొంతం చేసుకుని ప్రేక్షకుల్లో హైప్‌ని క్రియేట్ చేసింది. రీసెంట్‌గా విడుదలైన ఈ మూవీ ట్రైలర్ సినిమాపై కొంత మందిలో ఉన్న అనుమానాల్ని పటాపంచలు చేసింది. ఇందులో గ్లామర్ డోస్‌తో కనిపించి మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ అటెన్షన్‌ని గ్రాబ్ చేయడంలో టాప్‌లో నిలిచారు. ఆ సినిమా ఫ్లాప్ అని అప్పుడే అర్థమైంది ఇదే రేసులో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న %-%మన శంకరవరప్రసాద్‌గారు%-% మూవీతో నయనతార, కేథరిన్ బరిలోకి దిగుతున్నారు. అయితే ఇందులో గ్లామర్ డోస్ తగ్గించడంతో ఈ ఇద్దరు ప్రేక్షకుల అటెన్షన్‌ని మాత్రం గ్రాబ్ చేయలేకపోయారు. ఇక మాస్ మహారాజా రవితేజ హీరోగా కిషోర్ తిరుమల రూపొందిస్తున్న %-%భర్త మహాశయులకు విజ్ఞప్తి%-% కూడా రిలీజ్ అవుతోంది. ఈ మూవీలో రవితేజకు జోడీగా అషిక రంగనాథ్, డింపుల్ హయాతీ నటించారు. ఈ ఇద్దరిలో అషిక రంగనాథ్ బికినీ ధరించి హీట్ పుట్టించే ప్రయత్నం చేసినా ప్రేక్షకుల దృష్టిని మాత్రం ఆకర్షించలేకపోయింది. %ూశ్రీంశీ =ఋ౦% - 'అనిల్ రావిపూడి లోకల్'.. చదువుకున్న కాలేజ్ లోనే బాస్ సాంగ్ లాంచ్ శర్వానంద్ సైలెంట్‌గా %-%నారీ నారీ నడుమ మురారి%-%తో బరిలోకి దిగుతున్నాడు. ఇందులో సాక్షీ వైద్య, సంయుక్త హీరోయిన్‌లుగా నటించారు. సినిమాకు సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి హడావిడీ లేకపోవడంతో వీరి ప్రభావం కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఇక యంగ్ హీరో నవీన్ పొలిశెట్టి నటించిన %-%అనగనగ ఒక రాజు%-% కూడా ఈ సంక్రాంతికే రిలీజ్ అవుతోంది. ఇందులో నవీన్‌కు జోడీగా మీనాక్షీ చౌదరి నటించింది. సినిమా అంతా ఫ్యామిలీ ఎంటర్ టైనర్ కావడంతో మీనాక్షికి గ్లామర్‌కు స్పేస్ లభించలేదు. దీంతో వీరిందరినీ పక్కకు నెట్టి గ్లామర్ డోస్‌తో %-%ది రాజా సాబ్%-% భామలు మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ సంక్రాంతి సమరంలో పైచేయి సాధించి టాప్‌లో నిలిచారు. తమదైన మార్కు గ్లామర్‌తో ఈ సంక్రతికి ప్రేక్షకులని ఈ భామలు మెస్మరైజ్ చేయబోతున్నారు.

# వారంలో చూసే లాభం ఒక్క పూటలో ఇచ్చేసిన బన్నీ!

జీవింతం ఎంత సింపుల్ గా ఉంటే జీవితాంతం అంత సంతోషంగా ఉండగలమని నమ్మే తారుల. తాజాగా బన్నీ ఒక్క పూటలోనే లక్షల రూపాయలు ఖర్చు చేసాడు.



సెలబ్రిటీ లైఫ్ స్టైల్ ఎలా ఉంటుందన్నది చెప్పాల్సిన పనిలేదు. వాళ్ల స్థాయిని బట్టి లైఫ్ స్టైల్ ని డిజైన్ చేసుకుని వెళ్తుంటారు. అందుకోసం లక్షలు ఖర్చు అవ్వొచ్చు..కోట్లు ఖర్చు అవ్వొచ్చు. కానీ బన్నీ స్టార్ హోటల్ లోనూ భోజనం చేయగలడు. కాకా హోటల్ లో సైతం లంచ్ చేసేంత సింపుల్ సిటీ అతడి సొంతం. %-%పుష్ప%-% షూటింగ్ సమయంలో ఓ రోడ్డు పక్కన చిన్న హోటల్ లో బన్నీ బ్రేక్ ఫాస్ట్ చేయడం అప్పట్లో ఓ సంచలనంగా మారింది. ఆ తర్వాత విక్టరీ వెంకటేష్ కూడా సాధారణ హోటల్ కి వెళ్లి వాళ్లతో కలిసి భోజనం చేయడం అంతే వైరల్ అయింది. వీరిద్దరి సిద్దాంతం ఒక్కటే. %ూశ్రీంశీ =ఋ౦% - దళపతి సినిమాకు ఆ రికార్డ్సులో చోటు! జీవింతం ఎంత సింపుల్ గా ఉంటే జీవితాంతం అంత సంతోషంగా ఉండగలమని నమ్మే తారుల. తాజాగా బన్నీ ఒక్క పూటలోనే లక్షల రూపాయలు ఖర్చు చేసాడు? వారమంతా కష్టపడితే గాని చూడని డబ్బును ఒక్క పూటలోనే ఓ రెస్టారెంట్ కి చెల్లించి షాక్ ఇచ్చాడు బన్నీ. ఆ వివరాల్లోకి వెళ్తే. బన్నీ ఇటీవల బెల్జియం పర్యటించిన సంగతి తెలిసిందే. తన స్నేహితులతో కలిసి పుట్టిన రోజు పార్టీని ఘనంగా చేసుకోవాలనుకున్నాడు. దీనిలో భాగంగా బెల్జియంలోనే అత్యంత విలాసవంతమైన సేవలు అందించే ప్రముఖ లగ్జరీ కాన్సియర్జ్ రెస్టారెంట్ ముందు ల్యాండ్ అయ్యారు. హీరో మోహన్ లాల్ కి మాతృవియోగం.. అసలే కలిసిరాని 2025! వారు వెళ్లే సమయానికి రెస్టారెంట్ మూత పడి ఉంది. కానీ బన్నీ స్నేహితులు అదే రెస్టారెంట్ లో భోజనం చేయాలని పట్టుబట్టడంతో? రెస్టారెంట్ యాజమాన్యంతో మాట్లాడి ఓపెన్ చేయించారు. కేవలం బన్నీ కోసమే ఓపెన్ చేసి ఒక్క పూట సేవలందించారు. అందుకోసం ఆ రెస్టారెంట్ ఒక వారాంతం మొత్తంలో సంపాదించే ఆదాయాన్ని (లక్షల్లో) చెల్లించారు. వారికి ఇష్టమైన భారతీయ వంటకాల్ని, వారి అభిరుచికి తగ్గ సంగీతాన్ని ఏర్పాటు చేశారు. ఆ సాయంత్రం వారి కోరిన సకల వంటకాలు అందించి ఫిదా చేసారు. ఆ సినిమా ఫ్లాప్ అని అప్పుడే అర్థమైంది గతంలో ఇదే రెస్టారెంట్ లో ఎంతో మంది హాలీవుడ్ స్టార్లు, బాలీవుడ్ స్టార్లకు సేవలందించామని యాజమాన్యం తెలిపింది. కానీ బన్నీతో ఆ సాయంత్రం మాత్రం అత్యంత అరుదైన అనుభవంగా చెప్పుకొచ్చారు. బన్నీ నిజంగా గ్రేట్. స్నేహితు లని ఎంత మాత్రం నిరుత్సాహపరచకూడదు అన్న కారణంతో ఆ పూట కోసమే లక్షలు ఖర్చు చేసి వారికి కావాల్సిన ఏర్పాటు చేయించాడు. అదీ ఓ విదేశంలో. హైదరాబాద్ సహా దేశంలో ఎక్కడైనా బన్నీకి ఇలాంటి సేవలు చాలా సులభంగా అందుబాటులో ఉంటాయి. కానీ విదేశంలో కూడా పుష్ప రాజ్ తగ్గేదేలే అని నిరూపించాడు.

## హీరో మోహన్ లాల్ కి మాతృవియోగం.. అసలే కలిసిరాని 2025!

2025.. ఈ ఏడాది కొంతమంది జీవితాలలో వెలుగులు నింపితే.. మరికొంతమంది జీవితాలలో తీరని విషాదాన్ని మిగిల్చింది. ఈ ఏడాది కొంతమంది జీవితాలలో వెలుగులు నింపితే.. మరికొంతమంది జీవితాలలో తీరని విషాదాన్ని మిగిల్చింది. ముఖ్యంగా ఏడాది ఆఖరిలో కూడా విషాదాన్ని నింపడం ఇప్పుడు అభిమానులు సైతం జీర్ణించుకోలేకపోతున్నారు. అసలు విషయంలోకి వెళ్తే.. మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ఇంట విషాదఛాయలు నెలకొన్నాయి. ఆయన తల్లి శాంతకుమారి స్వర్గస్తులయ్యారు. గత కొన్ని సంవత్సరాలుగా వృద్ధాప్య సమస్యలతో.. పక్షవాతంతో బాధపడుతున్న శాంతకుమారి మంగళవారం కొచ్చిలోని ఎలమక్కరలోని మోహన్ లాల్ నివాసంలో ఆమె తుదిశ్వాస విడిచారు. ప్రస్తుతం ఆమె వయసు 90 సంవత్సరాలు. దళపతి సినిమాకు ఆ రికార్డ్సులో చోటు! పక్షవాతం కారణంగా కొన్నాళ్లుగా మంచానికే పరిమితమైన ఆమెను.. మోహన్ లాల్ ఎంతో జాగ్రత్తగా చూసుకునేవారట. ప్రత్యేకమైన వైద్య బృందం సమక్షంలో తన తల్లికి చికిత్సను కూడా అందిస్తున్నారు మోహన్ లాల్. ఇలా గత కొంతకాలంగా మంచానికే పరిమితమైన ఆమె నేడు తుది శ్వాస విడిచారు. ఎంపురాన్, హృదయపూర్వం, తుడరుమ్ వంటి చిత్రాలు మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా భారీ కలెక్షన్లు వసూలు చేశాయి. అంతేకాదు మలయాళ సినీ ఇండస్ట్రీలో వరుసగా 50 కోట్ల క్లబ్ లో చేరిన చిత్రాలుగా నిలిచాయి. అంతేకాదు ఇలా హ్యాట్రిక్ తో భారీ సక్సెస్ అందుకున్న మోహన్ లాల్ వృషభ అంటూ ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. %ూశ్రీంశీ =ఋ౦% - 'అనిల్ రావిపూడి లోకల్'.. చదువుకున్న కాలేజ్ లోనే బాస్ సాంగ్ లాంచ్ ఎన్నో అంచనాల మధ్య ఈ సినిమాను విడుదల చేశారు. ముఖ్యంగా హ్యాట్రిక్ కొట్టిన తర్వాత రిలీజ్ అయిన చిత్రం కావడంతో అటు అభిమానులలో కూడా ఈ సినిమాపై హైప్ భారీగా పెరిగింది. కానీ సినిమా విడుదలయ్యాక ప్రేక్షకులను ఏమాత్రం మెప్పించలేకపోయింది వృషభ. ముఖ్యంగా ఇందులో మోహన్ లాల్ నటన 100% ఉన్నా.. కథ సాగదీత కారణంగానే సినిమా ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. అలా ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచి.. మోహన్ లాల్ ను నిరాశపరిచింది. దీనికి తోడు తన తల్లి కూడా ఆ మరణించడంతో విషాదాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. మొత్తానికైతే తన మూడు చిత్రాలతో మంచి విజయాన్ని అందుకున్నా.. ఇప్పుడు అటు సినిమా డిజాస్టర్ గా మిగలడం.. ఆ నిరాశ నుండి బయటపడకుండానే ఇటు తల్లి మరణం రెండు ఆయనను దిగ్భ్రాంతిలోకి నెట్టివేశాయి. ప్రస్తుతం ఈ విషయాలు తెలిసిన తర్వాత మోహన్ లాల్ కి ఈ ఏడాది అస్సలు కలిసి రాలేదని నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559